పోరు తెలంగాణ
పత్రిక ప్రకటనల కోసం
మరియు
చందాదారులుగా
చేరండి చేర్పించండి
వివరాలకు
సంప్రదించండి సెల్
8555918136

# పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 శుక్రవారం 04-09-2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## చిత్వాన్ జిల్లాలో అత్యధికంగా 348 మృతదేహాల వెలికితీత

- నేపాల్ జలప్రళయం.. 1,127కు పెరిగిన మృతుల సంఖ్య.. 4,858 మంది గల్లంతు!
- నేపాల్ ను అతలాకుతలం చేసిన ఫ్లాష్ ఫ్లడ్స్
- 6,541 మందిని సురక్షితంగా రక్షించిన రెస్క్యూ టీమ్స్



నేపాల్‌ను భయంకరమైన ఆకస్మిక వరదలు (ఫ్లాష్ ఫ్లడ్స్) అతలాకుతలం చేసిన సంగతి తెలిసిందే. ఈ జల ప్రళయం కారణంగా తీవ్ర ప్రాణనష్టం జరిగింది. నేపాల్ పోలీసు వర్గాలు వెల్లడించిన తాజా నివేదిక ప్రకారం... వరదల దాటికి బలైన వారి సంఖ్య 1,127కు పెరగ్గా, మరో 4,858 మంది - మిగతా 2 లో

## విమానయాన సంస్థలకు జెలెన్స్కీ హెచ్చరిక.. ఉగ్రవాదులతో చర్చలు ఉండవన్న పుతిన్

- రష్యాపై పెద్ద స్థాయిలో డ్రోన్ దాడులు చేయబోతున్నామన్న జెలెన్స్కీ
- రష్యా గగనతలం పౌర విమానయానానికి సురక్షితం కాదని హెచ్చరిక
- ఉక్రెయిన్ వైఖరి ఉగ్రవాదుల తీరును తలపిస్తోందన్న పుతిన్



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరోసారి అత్యంత ఉద్రిక్త రూపం దాల్చింది. రష్యాపై మునుపెన్నడూ లేని రీతిలో అతిపెద్ద డ్రోన్ దాడులు - మిగతా 2 లో

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా రంజకం



- ఆర్థిక లోటు ఉన్నా సంక్షేమం ఆపలేదు: పొంగులేటి
- వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సామాన్యుల కష్టాలు తీర్చేందుకు నిరంతరం కృషి చేశామన్న పొంగులేటి
- రైతు సంక్షేమానికి రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడి

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి - మిగతా 2 లో

## "ఎటు చూసినా విధ్వంసం, వికృతమే"



- కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై కేటీఆర్ ఫైర్
- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల
- కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ విమర్శ
- రూ.4.50 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ
- రుణమాఫీ హామీని పూర్తిగా అమలు చేయలేదన్న కేటీఆర్
- కాళేశ్వరం విషయంలో రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని బీఆర్ఎస్ - మిగతా 2 లో

# ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

- రాజ్‌నాథ్‌సింగ్, రామ్మోహన్‌నాయుడితో భేటీ
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 సమ్మిట్ కు రాజ్‌నాథ్ ను ఆహ్వానించిన రేవంత్
- డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని విన్నపం
- రాష్ట్రంలో విమానాశ్రయాల విస్తరణపై రామ్మోహన్ తో చర్చించిన సీఎం



2లో

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో వరుసగా భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి

# నేపాల్ వరద బాధితులకు అండగా సోనూ సూద్

- చిన్నారులను చూసి హృదయం ద్రవించిందంటూ భావోద్వేగం
- నేపాల్ వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చిన నటుడు
- సహాయక శిబిరాల్లోని చిన్నారుల పరిస్థితి చూసి హృదయం ముక్కలైందని ఆవేదన
- ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి
- ఇది ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదన్న సోనూ సూద్
- మానవత్వంతో అందరూ స్పందించాలని పిలుపు



2లో

కరోనా సంక్షోభ సమయంలో వలస కార్మికులకు అండగా నిలిచి రియల్ హీరో అనిపించుకున్న నటుడు, సేవా తత్పరుడు సోనూ సూద్ మరోసారి తన విశాల హృదయాన్ని చాటుకున్నారు. పొరుగు దేశమైన నేపాల్‌ను అతలాకుతలం చేస్తున్న

## సావర్కర్‌కు ముస్లింలంటే ద్వేషం లేదు

కోర్టుకు తెలిపిన మనవడు



- సావర్కర్‌కు ముస్లింల పట్ల ద్వేషం లేదని కోర్టుకు చెప్పిన సాత్యకి
- రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో సావర్కర్‌ను ముస్లింల ద్వేషిగా చిత్రీకరించారని ఆరోపణ
- లండన్‌లో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సాత్యకి పరువునష్టం దావా

హిందుత్వ భావజాలవేత్త వినాయక్ దామోదర్ సావర్కర్‌కు ముస్లింలపై ఎన్నడూ ద్వేషం లేదని, పైగా వారి - మిగతా 2 లో

## భారత్, చైనా, అమెరికా నుంచి నష్టపరిహారం కోరిన నేపాల్ మంత్రి



- నేపాల్ ఆకస్మిక వరదల వల్ల ఇప్పటి వరకు 11 వందల మందికి పైగా మృతి
- పారిశ్రామిక దేశాలు విడుదల చేసే ఉద్గారాల వల్ల తాము మూల్యం చెల్లించుకుంటున్నామన్న నేపాల్
- తమకు నష్టపరిహారం చెల్లించడం చట్టపరమైన బాధ్యత అని వ్యాఖ్య

నేపాల్‌ను ముంచెత్తిన ఘోర జలప్రళయం తీవ్ర నష్టాన్ని మిగిల్చిన వేళ, ఆ దేశ ప్రభుత్వం అంతర్జాతీయ వేదికలపై కీలక విజ్ఞప్తి చేసింది. - మిగతా 2 లో

## పల్నాడు జిల్లాలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్



- నరసరావుపేట జేఎన్టీయూలో నూతన హాస్టళ్లను ప్రారంభించిన మంత్రి లోకేశ్
- నరసరావుపేట జేఎన్టీయూకేలో నూతన హాస్టల్ భవనాల ప్రారంభం
- రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం
- గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో వసతి గృహాల నిర్మాణం
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నేడు పల్నాడు జిల్లాలో పర్యటించారు. - మిగతా 2 లో

## భర్తకు అన్నా కొణిదెల హృదయపూర్వక విషెస్



- పవన్ కల్యాణ్‌కు భార్య అన్నా కొణిదెల స్పెషల్ బర్త్‌డే విషెస్.. ఏమన్నారంటే?
- 55వ పుట్టినరోజు జరుపుకొంటున్న పవన్ కల్యాణ్
- పవన్ ఎంతోమంది హృదయాల్లో ఉన్నారని వ్యాఖ్య
- ఎంతో మంది జీవితాలను ప్రభావితం చేశావన్న అన్నా
- భర్తతో దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న అన్నా

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, నటుడు పవన్ కల్యాణ్ 55వ పుట్టినరోజు సందర్భంగా - మిగతా 2 లో

# గోదారమ్మకు సాష్టాంగ ప్రణామం

- కాలువలో నిల్చొని చంద్రబాబు జలహారతి
- పాయకరావుపేట వద్ద ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- కాలువలోకి దిగి గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు, జలహారతి
- నాలుగు జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు
- గోదావరి జలాలకు అడుగడుగునా నీరాజనాలు పలికిన ఉత్తరాంధ్ర ప్రజలు
- జలాలను ఉత్తరాంధ్రకు తెచ్చిన చంద్రబాబుకు రైతుల కృతజ్ఞతలు

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల దాహార్తిని తీరుస్తూ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా పయనించి వచ్చిన గోదావరి జలాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వద్ద క్రాస్ రెగ్యులేటర్ నుంచి వస్తున్న గోదావరి జలాలకు, స్వయంగా కాలువలోనే నిల్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరుణ వర్ణంలో ప్రవహిస్తున్న గోదారమ్మకు పుష్పాలు సమర్పించి, జలహారతి ఇచ్చి తన కృతజ్ఞతను చాటుకున్నారు. పవిత్ర గోదావరి జలాలను శిరస్సుపై చల్లుకున్న అనంతరం, ఉద్విగ్నభరిత వాతావరణంలో గోదావరి ప్రవాహానికి సాష్టాంగ నమస్కారం చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. బుధవారం పాయకరావుపేటలో జరిగిన ఈ చారిత్రక కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.



2లో

## పల్నాడు జిల్లాలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి – ఈ పర్యటనలో భాగంగా నరసరావుపేట మండలం కాకాని గ్రామ సమీపంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో (జేఎన్టీయూ కాకినాడ పరిధి) నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాలను ఆయన ప్రారంభించారు. రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థినీ విద్యార్థుల కోసం ఆధునిక సౌకర్యాలతో ఈ వసతి గృహాలను నిర్మించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి లోకేశ్ ఆవిష్కరించారు. అనంతరం గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో నిర్మించిన మూడు హాస్టల్ భవనాలను రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం తర్వాత హాస్టల్ ప్రాంగణాన్ని, గదులను కలియతిరిగి విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు. అంతకుముందు కళాశాల ప్రాంగణానికి విచ్చేసిన మంత్రి లోకేశ్ కు యూనివర్సిటీ యాజమాన్యం, విద్యార్థులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్‌తో పాటు రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. అలాగే, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ వి.సంజనా సిమ్హా, జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ సీఎస్ఆర్కే ప్రసాద్, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ బీటీ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## భర్తకు అన్నా కొణిదెల హృదయపూర్వక విషెస్

మొదటిపేజీ తరువాయి – ఆయన భార్య అన్నా కొణిదెల ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. పవన్ ఎంతో మంది హృదయాల్లో, ఆలోచనల్లో, ప్రార్థనల్లో ఉన్నారని పేర్కొన్నారు. భర్తతో కలిసి దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "ఈ రోజు నిన్ను సెలబ్రేట్ చేసుకుంటున్నాం. నువ్వు ఎంతోమంది హృదయాల్లో, ఆలోచనల్లో, ప్రార్థనల్లో ఉన్నావు. ఎంతోమంది జీవితాలను నువ్వు ప్రభావితం చేశావనడానికి ఇది నిదర్శనం. ఇతరులకు ఎంతో ఇచ్చావు. పుట్టినరోజు శుభాకాంక్షలు" అంటూ అన్నా పోస్టు చేశారు. అన్నా పంచుకున్న ఫొటోలో దంపతులిద్దరూ కిటికీ పక్కన కూర్చున్నారు. పవన్ పక్కనే అన్నా కూర్చొని ఆయన వైపు ఆప్యాయంగా చూస్తూ కనిపించారు. ఈ పోస్టు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. పవన్ కల్యాణ్ 1996లో 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' చిత్రంతో సినీరంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత 'తొలిప్రేమ', 'తమ్ముడు', 'బద్రి', 'ఖుషి' వంటి వరుస విజయాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'జల్సా', 'గబ్బర్‌సింగ్', 'అత్తారింటికి దారేది', 'గోపాల గోపాల', 'భీమ్లా నాయక్' చిత్రాలతోనూ విజయాలు అందుకున్నారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. నటుడిగా ఆయనకు ప్రత్యేకమైన శైలి, మేనరిజమ్స్ ఉన్నాయి. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ఆయనకు పుస్తకాలు చదవడం కూడా ఇష్టం.

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా రంజకం

మొదటిపేజీ తరువాయి – చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

## "ఎటు చూసినా విధ్వంసం, వికృతమే"

మొదటిపేజీ తరువాయి – వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం కనిపిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఇది వెయ్యి రోజుల పాలన కాదని.. 'పీడన' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ఈ శతాబ్దపు అతిపెద్ద మోసంగా అభివర్ణించారు. పేదల భూములను నిషేధిత జాబితాలో పెట్టి 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. అభివృద్ధి పనులు పెద్దగా చేయకుండానే రాష్ట్ర ప్రభుత్వం రూ.4.50 లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు.రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రూ.20 వేల కోట్లు మాత్రమే చేశారని కేటీఆర్ అన్నారు. రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్లపై ఒట్టు పెట్టారని గుర్తుచేశారు. మాఫీ పూర్తిగా చేయకుండా 70 శాతం మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని.. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని నాశనం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఢిల్లీకి మూటలు మోయడం, పదవుల కోసం కొట్లాడుకోవడం తప్ప మరేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు పథకాన్ని నిలిపివేసి రాహుల్ బంధుకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగితే కాంగ్రెస్‌ను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. మిస్ వరల్డ్ పోటీలు, లియోనెల్ మెస్సీ కార్యక్రమాలకు భారీగా నిధులు ఖర్చు చేసిన ప్రభుత్వం, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీతో కలిసి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు.. తెలంగాణలో నిరుద్యోగులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

మొదటిపేజీ తరువాయి – పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026'కు రాజ్ నాథ్ సింగ్ ను ముఖ్య అతిథిగా సీఎం ఆహ్వానించారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌లో భాగమైన డిఫెన్స్ ఎక్స్‌పోలో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర వద్ద ప్రతిపాదించిన డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని కోరారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం పునరుద్ధరణ అంశాన్ని రాజ్‌నాథ్ దృష్టికి తీసుకెళుతూ.. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 750 ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని, అవసరమైతే మరో 750 ఎకరాలు సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అనంతరం పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడితో సమావేశమైన రేవంత్ రెడ్డి... రాష్ట్రంలోని విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఆదిలాబాద్, వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయాల పనులను వేగవంతం చేయాలని, కొత్త విమానాశ్రయాల ప్రతిపాదనలకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రి గడ్డం వివేక్, ఎంపీలు మల్లు రవి, బలరామ్ నాయక్, అనిల్ కుమార్ యాదవ్ తదితర నేతలు ఈ భేటీలలో పాల్గొన్నారు.

## భారత్, చైనా, అమెరికా నుంచి నష్టపరిహారం కోరిన నేపాల్ మంత్రి

మొదటిపేజీ తరువాయి – ప్రపంచంలోనే అత్యధికంగా గ్రీన్‌హౌస్ వాయువులను విడుదల చేస్తున్న భారత్, చైనా, అమెరికా దేశాల నుంచి 'వాతావరణ మార్పుల నష్టపరిహారం' కోరుతూ నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ సంచలన ప్రకటన చేశారు. భోటేకోషి నదిలో సంభవించిన ఆకస్మిక వరదల వల్ల ఇప్పటికే 1,100 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది గల్లంతయ్యారు. ఈ తీవ్ర విపత్తు వాతావరణ మార్పుల వల్ల హిమనీనదాలు (గ్లేసియర్లు) విరుచుకుపడటం వల్లే సంభవించిందని శిశిర్ ఖనాల్ పేర్కొన్నారు. వాతావరణ మార్పులకు తమ దేశం కారణం కాకపోయినా, అతిపెద్ద పారిశ్రామిక దేశాలు విడుదల చేసే ఉద్గారాల వల్ల తాము తీవ్ర మూల్యం చెల్లించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తమకు ఇచ్చే సాయం లేదా భిక్ష కాదని, బాధితులకు చెల్లించాల్సిన చట్టపరమైన, నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. తమ దౌత్య విధానాన్ని 'సాయం కోరడం' నుంచి 'న్యాయం, నష్టపరిహారం పొందే' దిశగా మారుస్తున్నట్లు వెల్లడించారు. ఈ అంశాన్ని ఐక్యరాజ్యసమితి గ్లోబల్ లాస్ అండ్ డ్యామేజ్ ఫండ్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు...

## ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంపై అభాండాలు వేయడం సరికాదు

మొదటిపేజీ తరువాయి – ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంలో పార్లమెంట్ సభ్యులు తీవ్రంగా వెనుకబడ్డారంటూ 'ఎంపవర్డ్ ఇండియన్' సంస్థ విడుదల చేసిన నివేదిక సత్యదూరమని, వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఈ మేరకు తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఎంపీ ల్యాడ్స్ నిధుల ఖర్చు వివరాలను ఆయన గణాంకాలతో సహా మీడియాకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తన నియోజకవర్గానికి రూ. 17.50 కోట్లు కేటాయించగా, అందులో ఏకంగా 94.1 శాతం నిధులకు (రూ. 16.47 కోట్లు) సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, సీసీ రోడ్ల వంటి ప్రజావసరాల కోసం గత మూడేళ్లలో 627 ప్రతిపాదనలను కలెక్టర్లకు పంపగా, వాటిలో 82.29 శాతం పనులకు ఇప్పటికే ఆమోదం లభించిందన్నారు. అంతేకాకుండా, గతంలో 16వ లోక్‌సభ సభ్యుడిగా ఉన్న బి. వినోద్ కుమార్ ఖర్చు చేయకుండా వదిలేసిన రూ. 2.5 కోట్ల నిధులను కూడా తానే ఉపయోగించినట్లు గుర్తుచేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్రం ఇచ్చే నిధులు చాలడం లేదని, ప్రతి ఏటా ఎంపీ లాడ్స్ కోటాను పెంచాలని ఎంపీలంతా విజ్ఞప్తి చేస్తున్న తరుణంలో ఇలాంటి ఏకపక్ష నివేదికలు ఇవ్వడం అన్యాయమని సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపు నుంచి కలెక్టర్ల ఆమోదం, పనుల అమలు వరకు అనేక దశలు ఉంటాయని... ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ నిధులన్నీ ప్రాసెస్ అయ్యాయని తెలిపారు. ప్రజల విజ్ఞప్తుల కోసం సీఎస్ఆర్ నిధులను కూడా సేకరిస్తున్నామని పేర్కొన్న ఆయన, ఇకనైనా వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని సదరు సంస్థకు హితవు పలికారు.

## హరీశ్‌రావునైనా క్షమిస్తానేమో కానీ.. ప్రశాంత్‌రెడ్డిని క్షమించను

మొదటిపేజీ తరువాయి – తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అవినీతి కారణంగానే ఆ రెండు పార్టీలు మిలాఖత్ అయ్యాయని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ మౌనంగా ఉందని ఆరోపించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె ప్రసంగించారు. బంగారు తెలంగాణ పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. పదేళ్లలో రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుందని కవిత విమర్శించారు. ఆ పార్టీ హయాంలో నాలుగు ఇళ్లు మాత్రమే బంగారమయ్యాయని ఎద్దేవా చేశారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిజామాబాద్‌లో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు అందించలేకపోయారని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా వ్యక్తిగత విషయాలు ప్రస్తావిస్తూ కవిత భావోద్వేగానికి గురయ్యారు. ప్రశాంత్‌రెడ్డి తనను తండ్రి నుంచి దూరం చేశారని, ఆయనకు తన ఉసురు తగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. హరీశ్‌రావు, సంతోష్‌రావును క్షమించినా ప్రశాంత్ రెడ్డిని మాత్రం జీవితంలో క్షమించనని స్పష్టం చేశారు. ఆడబిడ్డ కష్టాల్లో ఉంటే పుట్టింటి వాళ్లే కుట్ర చేసి తరిమేశారంటూ కన్నీటిపర్యంతమయ్యారు. తాను ఏ తప్పూ చేయకపోయినా నాలుగేళ్లుగా ఈడీ, సీబీఐలతో వేధించి తీహార్ జైలులో పెట్టారని కవిత అన్నారు. తాను నిర్దోషినని సుప్రీంకోర్టే చెప్పిందని, దేశ చరిత్రలోనే తొలిసారిగా ఒక సీబీఐ అధికారిపైనే విచారణకు ఆదేశించిందని గుర్తుచేశారు. ప్రజల జీవితాల్లో మార్పు కోసమే పంతం పట్టి పార్టీ పెట్టానని, పదవుల కోసం కాదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, ప్రతిపక్షంగా బీఆర్ఎస్ నిద్రపోతోందని విమర్శించారు.

## నేపాల్ వరద బాధితులకు అండగా సోనూ సూద్

మొదటిపేజీ తరువాయి ఆకస్మిక వరద బాధితులను ఆదుకునేందుకు ఆయన నేరుగా రంగంలోకి దిగారు. వేలాది మంది ప్రాణాలు కోల్పోయి, లక్షలాది మంది నిరాశ్రయులైన వేళ, వారికి అండగా నిలిచేందుకు నిత్యావసర సరుకులతో కూడిన సహాయ సామగ్రితో నేపాల్ రాజధాని ఖాట్మండు చేరుకున్నారు. అక్కడి సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొంటూ బాధితులకు ధైర్యం చెబుతున్నారు. ఈ సందర్భంగా 'ఎన్డీటీవీ'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సోనూ సూద్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సహాయక శిబిరాల్లోని పరిస్థితులు, ముఖ్యంగా చిన్నారుల దుస్థితి చూసి తన హృదయం ముక్కలైందని ఆవేదన వ్యక్తం చేశారు. "వారు మన సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. సహాయక శిబిరాల్లో ఎందరో చిన్నారులు తమ కుటుంబాలతో ఉన్నారు. కానీ, వారి తల్లిదండ్రులు కనిపించడం లేదు. వారిని చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. ప్రకృతి విపత్తు ముందు మనమంతా నిస్సహాయులం అనిపిస్తోంది" అని ఆయన అన్నారు. ఒక సహాయక శిబిరంలో తనను కదిలించిన సంఘటనను సోనూ సూద్ పంచుకున్నారు. తలదాచుకుంటున్న ఒక ప్రదేశానికి వెళ్లాను. అక్కడ క్రిస్టినా అనే 8-9 ఏళ్ల బాలికను కలిశాను. తన తమ్ముడితో ఉన్న ఆ చిన్నారి ముఖంలో చిరునవ్వు చెరగలేదు. 'అంతా సర్దుకుంటుంది' అని నాతో చెప్పింది. నేను అక్కడి నుంచి తిరిగి నా కారు ఎక్కేంత వరకు ఆ పాప నన్నే అనుసరించింది. ఆ చిన్నారిని దత్తత తీసుకోవాలని, తన కోసం ఏదైనా చేయాలని అనిపించింది. కానీ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి. అందుకే మనలో ప్రతి ఒక్కరం మనకు తోచినంత సహాయం చేయడం చాలా ముఖ్యం. అది ఎన్నో మార్పులను తీసుకొస్తుంది" అని వివరించారు. ఈ విపత్కర సమయంలో ప్రజలు ఎలా స్పందించాలని అడగ్గా.. "మనం సురక్షితమైన ప్రదేశాల్లో ఉన్నందుకు అదృష్టవంతులం. మీరు ఎంత బిజీగా ఉన్నా, కాస్త సమయం కేటాయించి, సర్వం కోల్పోయిన ఈ కుటుంబాల గురించి ఆలోచించండి. వారికి కొంత విరాళం పంపండి, మీకు సాధ్యమైనది ఏదైనా పంపండి. కేవలం నేపాల్ అనే కాదు, ఎక్కడ విపత్తు వచ్చినా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఇది కేవలం ప్రభుత్వాలు, మంత్రుల బాధ్యత అని అనుకోకూడదు. ఒక మనిషిగా, ఒక భారతీయుడిగా మంచి చేయడం మనందరి కర్తవ్యం" అని సోనూ సూద్ పిలుపునిచ్చారు. నేపాల్ చేరుకున్న తర్వాత స్థానికులతో ఉన్న చిత్రాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటూ.. "వారు తమ ఇళ్లను, కుటుంబాలను, బాల్యాన్ని కోల్పోయారు.

## గోదారమ్మకు సాష్టాంగ ప్రణామం









మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, నారాయణ, అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, ఎంపీలు చింతకాయల విజయ్, సీఎం రమేశ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన గోదావరి జలాలను ఉత్తరాంధ్ర జిల్లాలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా సాంప్రదాయ కోలాటంతో కళాకారులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. రూ.4,192 కోట్ల వ్యయంతో నిర్మించిన పోలవరం ఎడమ కాలువ ద్వారా విడుదల చేసిన ఈ నీటితో నాలుగు జిల్లాల పరిధిలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం 23.44 టీఎంసీల గోదావరి జలాలతో విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పారిశ్రామిక, తాగు, సాగునీటి అవసరాలు తీరనున్నాయి. ఈ నీటితో అనకాపల్లి వద్ద ఏలేరు కాలువతో పాటు జిల్లాలోని 110 చెరువులను నింపేందుకు జలవనరుల శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనివల్ల పుష్కర, ఏలేరు, పంపా, తాండవ, వరహా, మామిడిగెడ్డ ఆయకట్టు కింద ఉన్న మొత్తం 46,620 ఎకరాలు స్థిరీకరణ కానున్నాయి. గోదావరి జలాలు తమ ప్రాంతానికి రావడంతో స్థానిక ప్రజలు, రైతులు ఆనందోత్సాహాలతో పులకించిపోయారు. కాలువకు ఇరువైపులా నిల్చుని ప్రవాహానికి అడుగడుగునా పుష్పాంజలి ఘటిస్తూ, హారతులు పడుతూ గోదారమ్మకు స్వాగతం పలికారు. తమ ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకువచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతు సోదరులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి అక్కడున్న ప్రజాప్రతినిధులు, అధికారులందరినీ స్వయంగా పిలిచి శిలాఫలకం వద్ద గ్రూప్ ఫోటోలు దిగారు.

## సావర్కర్‌కు ముస్లింలంటే ద్వేషం లేదు

మొదటిపేజీ తరువాయి – పురోభివృద్ధికి తన రచనల్లో దిశానిర్దేశం చేశారని ఆయన మనవడు సాత్యకి సావర్కర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన వ్యాఖ్యల ద్వారా సావర్కర్‌ను తీవ్ర ముస్లిం ద్వేషిగా చిత్రీకరించారని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీపై సాత్యకి దాఖలు చేసిన పరువునష్టం దావాకు సంబంధించి ప్రత్యేక కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సాత్యకిని అడ్వకేట్ మిలింద్ పవార్ క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. 2023లో లండన్‌లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "సావర్కర్ తన ఐదారుగురు స్నేహితులతో కలిసి ఒక ముస్లిం యువకుడిపై దాడి చేసి ఆనందం పొందానని తన పుస్తకంలో రాసుకున్నారు" అని అన్నట్లు సాత్యకి గుర్తుచేశారు. ఈ వ్యాఖ్యల ద్వారా సావర్కర్‌ను ఒక మూకదాడికి పాల్పడే వ్యక్తిగా చూపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ మాటల వల్ల సావర్కర్‌ను తీవ్ర ముస్లిం వ్యతిరేకిగా చిత్రీకరించారు. కానీ ఆయనెప్పుడూ ముస్లింలను ద్వేషించలేదు. తన రచనల్లో వారి అభివృద్ధికి మార్గాలు సూచించారు" అని సాత్యకి కోర్టుకు వివరించారు. రాహుల్ గాంధీ పేర్కొన్నట్లుగా ముస్లిం యువకుడిపై దాడి జరిగిన ఘటన సావర్కర్ రాసిన ఏ పుస్తకంలోనూ లేదని ఫిర్యాదుదారు స్పష్టం చేశారు. ఈ కేసుకు సంబంధించి తదుపరి విచారణ కొనసాగుతోంది.

## విమానయాన సంస్థలకు జెలెన్‌స్కీ హెచ్చరిక.. ఉగ్రవాదులతో చర్చలు ఉండవన్న పుతిన్

మొదటిపేజీ తరువాయి – చేయడానికి సిద్ధమైనట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. ఏ క్షణంలోనైనా ఈ దాడులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున రష్యా గగనతలం పౌర విమానయానానికి ఎంతమాత్రం సురక్షితం కాదని, మాస్కోలోని విమానాశ్రయాలు కూడా తమ లక్ష్యాలలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు. పౌర విమానాలు తమ టార్గెట్ కాదనే ఉద్దేశంతోనే ముందస్తుగా ఈ బహిరంగ హెచ్చరిక జారీ చేశామని, అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విదేశీ ప్రభుత్వాలు ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించి ఆ ప్రాంతంలో ప్రయాణాలను తక్షణమే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. రష్యా స్వయంగా ప్రారంభించిన యుద్ధం వల్లే నేడు ఆ దేశానికి ఈ దుస్థితి ఎదురైందని ఆయన వ్యాఖ్యానించారు. జెలెన్‌స్కీ చేసిన ఈ బహిరంగ హెచ్చరికలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉక్రెయిన్ వైఖరి ఉగ్రవాదుల తీరును తలపిస్తోందని ఆరోపించారు. అంతర్జాతీయంగా తమపై ఎంత ఒత్తిడి వచ్చినా, ఉగ్రవాద తరహా చర్యలకు పాల్పడుతున్నవారితో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని పుతిన్ తెగేసి చెప్పారు. ఈ పరిణామాల మధ్యనే మంగళవారం రాత్రి ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా జరిపిన విధ్వంసకర దాడుల్లో 12 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మరోవైపు, రష్యా సైన్యంలో చేరిన 51 మంది భారతీయులు ఈ యుద్ధంలో మృతి చెందినట్లు వెలువడిన వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

## చిత్వాన్ జిల్లాలో అత్యధికంగా 348 మృతదేహాల వెలికితీత

### గల్లంతై ఆచూకీ లేకుండా పోయారు.



మొదటిపేజీ తరువాయి – **బాధిత ప్రాంతాల్లో పరిస్థితి – సహాయక చర్యల వివరాలు:** చిత్వాన్ జిల్లాలో అత్యధికంగా 348 మృతదేహాలను వెలికితీయగా, నవల్‌పరాసి ఈస్ట్‌లో 217, నవల్‌పరాసి వెస్ట్‌లో 190, నువాకోట్‌లో 155 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే ఇతర జిల్లాలైన ధాడింగ్, గోర్ఖా, రసువా, తనాహులలోనూ భారీగా ప్రాణనష్టం సంభవించింది. భారీ ఎత్తున సహాయక చర్యలు: బాధితుల కోసం సుమారు 7,912 మంది పోలీసు సిబ్బందిని రంగంలోకి దించారు. ఇప్పటివరకు వివిధ వరద ప్రభావిత ప్రాంతాల నుంచి 6,541 మందిని రెస్క్యూ టీమ్‌లు సురక్షితంగా రక్షించాయి. భారత్, చైనా నిపుణుల భాగస్వామ్యం: భోటే కోషి నది పొంగిపొర్లడంతో రసువా వద్ద ఉన్న కీలకమైన జలవిద్యుత్ ప్రాజెక్టులు, భూగర్భ టన్నెళ్లలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు నేపాల్ ఆర్మీతో పాటు భారత్, చైనాలకు చెందిన టన్నెల్ రెస్క్యూ నిపుణులు రంగంలోకి దిగారు.అస్తిత్వ గుర్తింపు, డీఎన్ఏ నమూనాలు: ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో కేవలం 95 మృతదేహాలను మాత్రమే కుటుంబ సభ్యులు గుర్తించి తీసుకెళ్లారని నేపాల్ ప్రధాని బాలెన్ షా తెలిపారు. గుర్తు పట్టలేని విధంగా ఉన్న శవాలకు డీఎన్ఏ నమూనాలు సేకరించి భద్రపరుస్తున్నట్లు పేర్కొన్నారు.

## హెల్త్ కార్డ్స్ తో ప్రయోజనాలు ఎన్నో

బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలేటి రాంరెడ్డి.




**పోరు తెలంగాణ ప్రతినిధి// మెట్ పల్లి :** తెలంగాణ అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ రెన్యూవల్ చేసిన హెల్త్ కార్డ్స్ వల్ల న్యాయవాదులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అని మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలేటి రాంరెడ్డి అన్నారు. న్యాయవాదులకు జారీ అయినా హెల్త్ కార్డుల్ని గురువారం ఆయన పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెల్త్ కార్డులు న్యాయవాదులకే కాకుండా వారి కుటుంబ సభ్యులకు కూడా ఉపయోగపడటం సంతోషంగా ఉందన్నారు. నూతన బార్ కౌన్సిల్ సభ్యులు కొలువుదీరాక హెల్త్ కార్డ్స్ లేని న్యాయవాదులకు కూడా కార్డ్స్ జారీ కావడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, సంయుక్త కార్యదర్శి మగ్గిడి నర్సయ్య, క్యాషియర్ బిగుల్లా శంకర్, కల్చరల్ సెక్రటరీ కాజీపేట స్రవంతి, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, పోలకొండ దయాకర్ వర్మ, గడ్డం శంకర్ రెడ్డి, ఎలాల మధుసూదన్ రెడ్డి, పుప్పాల భానుమూర్తి , రాంపల్లి జగన్, జేడి సుధాకర్, నేరెళ్ల శ్రీధర్, పసునూరి శ్రీనివాస్, పడిగేలా శ్రీనివాస్, వెల్మల స్వప్న రావు, అందె సంజయ్ ఉన్నారు.

## దేగాంలో ప్రజా పాలన 1000 రోజుల సంబరాలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** : ప్రజా పాలన 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి వినయ్ రెడ్డి ఆదేశాలతో ఆలూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేగాం ప్రమోద్,సర్పంచ్ ఇట్టిడి లింగారెడ్డి ఆధ్వర్యంలో ఆలూరు మండలం దేగాం గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజా పాలన ద్వారా పేదలు, రైతులు,మహిళలు, యువతకు అనేక ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగారెడ్డి, గ్రామ అధ్యక్షుడు యాదగౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్,మండల సెక్రటరీ గంగాధర్, లిఫ్ట్ చైర్మన్ రామగౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్లేష్, సాయి, మినీ శ్రీకాంత్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హైస్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ఆలూర్ మండల కేంద్రంలోని శ్రీ హై స్కూల్ లో గురువారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో సందడి చేశారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి.పాఠశాల కరెస్పాండెంట్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి బోధనలు, ధర్మ పరిరక్షణ, సత్యనిష్ఠ, క్రమశిక్షణ వంటి విలువలను విద్యార్థులు జీవితంలో ఆచరించాలని సూచించారు.పండుగల ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన కాకి ఈశ్వర్ ముదిరాజ్



**మహేశ్వరం, సెప్టెంబర్ 3, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** మహేశ్వరం గ్రామంలో జామ మస్జిద్ వద్ద ఐమాక్స్ లైట్లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం మండల మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు కృషి చేసిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సొసైటీ నాయకులు ఏం ఏ.ఫరీద్, అహ్మద్ భాషా, షేక్ మున్నావర్, షేక్ హసన్, ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, ముస్టార్ ఖాద్రి, ఎంఏ సమీర్, కాకీ మల్లేష్ పాల్గొన్నారు.

## కనగర్తి లో నేత్రదాన పక్షోత్సవాలు



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 3 గురువారం ఓదెల మండలం, కనగర్తి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి విద్యార్థులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించి, అపోహలు తొలగించడం జరిగింది.2008 లో ప్రారంభం అయిన సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 1646 నేత్రదానాలు, 160 దేహదానాలు, 95 అవయవ దానాలు చేయడం..అందులో అత్యధికంగా ఓదెల మండలంలో 170 నేత్ర అవయవ శరీర దానాలు చేసినారని ఓదెల, అబ్బిడిపల్లి గ్రామస్తులు మరణానంతరం నేత్రదానం చేస్తామని సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేసి ప్రతిని కలెక్టర్ కి సమర్పించారు ఈ సదస్సులో ఉపాధ్యాయులు దర్శనాల రామచందర్ నేత్రదానానికి ముందుకు రాగా ముఖ్య అతిథి రమేష్ ఎంఈఓ సర్పంచ్ సంధ్యారాణి సదాశయ ఫౌండేషన్ ఐ డి కార్డు అందజేసి అభినందనలు తెలపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ గత 18 సంవత్సరాలుగా నేత్ర అవయవ శరీర దానాలపై చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, గంగుల రజిత, రౌతు కవీశ్వర్, బండ ప్రవీణ్ కుమార్,రంగు రాజపాపయ్య, ఎండి అబ్బాస్. , ఓదెల సభ్యులు క్యాతం మల్లేశం బాలసాని సంతోష్ పాల్గొన్నారు.

## ఆత్మకూర్ సబ్‌సెంటర్‌ను తనిఖీ చేసిన వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి



**పోరు తెలంగాణ ప్రతినిధి// మెట్ పల్లి :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం ఆత్మకూర్ హెల్త్ సబ్‌సెంటర్‌ను వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌సెంటర్‌లో నిర్వహిస్తున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించారు.ప్రస్తుతం కొనసాగుతున్న సీజనల్ వ్యాధులు (డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, అతిసార వ్యాధులు) నివారణ చర్యలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. జ్వరాల పర్యవేక్షణ, ఇంటింటి సర్వేలు, అనుమానిత కేసుల సకాలంలో గుర్తింపు, దోమల నివారణ చర్యలు, తాగునీటి పరిశుభ్రత, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందితో చర్చించారు.అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి సబ్‌సెంటర్ ద్వారా అందుతున్న ఆరోగ్య సేవల వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. జ్వరం లేదా ఇతర సీజనల్ వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, వైద్యుల సలహాలు ప్రజలు పాటించాలని అన్నారు .అలాగే చీూూ (చీఫ్అశీఖుశ్రీ ఘఖుశ్రీఓఎ ఘాంంబతీఖుఅఎవ ర్ఖుఅఖుతీఎం) ప్రమాణాలకు అనుగుణంగా అన్ని రికార్డులను పూర్తిస్థాయిలో, క్రమబద్ధంగా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని అంజిత్ రెడ్డి తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదలకు న్యాయం

మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్..



**మహేశ్వరం, సెప్టెంబర్ 3, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ పాలనను అందించడం జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణా నాయక్ తెలిపారు. గురువారం కొత్తగూడ చౌరస్తా నుండి కందుకూరు తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో విజయవంతంగా అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం తదితర పథకాలను అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ప్రజలను మభ్యపెట్టడం తప్ప ఒరగ పెట్టింది ఏమి లేదని ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాణా ప్రతాప్ రెడ్డి, మైనార్టీ నాయకుడు ఎండి అఫ్జల్ బే గ్, సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ






**పోరు తెలంగాణ నెక్కొండ, సెప్టెంబర్ 3 :** నాగారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అప్పలరావుపేట ఉపాధ్యాయురాలు శోభారాణి 50 స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. అనంతరం కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా చిన్నారులను కృష్ణ, గోపికల వేషధారణలో అలంకరించి ఉట్టి కొట్టించారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న సర్పంచ్ డోల్ల రమేష్ రెడ్డి



**పోరు తెలంగాణ : (చాట్ల జితేంద్ర, వేల్పూర్)** : వేల్పూర్ మండలం మోతె గ్రామంలోని మూడో వార్డు చౌడమ్మ కాలనీలో కొత్త మినీ వాటర్ ట్యాంక్ ను సర్పంచ్ డోల్ల రమేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాలనీలో గత 14 సంవత్సరాల నుంచి నీటి సమస్య ఉంది. ఎలక్షన్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు నెలల్లోనే నీటి సమస్యను తీర్చి వాటర్ ట్యాంక్ నిర్మించామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరం జ్యోతి, కాలనీవాసులు, మూడో వార్డు సభ్యురాలు ఊరడి నవ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సభ కు హాజరైన జైపూర్ ఎంపీడీఓ





**పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 3 :** జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు రావు మండలంలోని మిట్టపల్లి, కాన్కూర్ గ్రామపంచాయతీలని సందర్శించాడు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న వీబీజీ రామ్ గ్రామ సభకు హాజరై ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలని వాటిని వీబీజీ రామ్ పథకంలో నిర్మాణాలు చేసుకోవాలని, ఎక్కువమంది విబిజి రాం పనులకు హాజరు కావాలని ఇట్టి పథకం కింద చేపట్టే పనులపై అవగాహన కల్పించడం జరిగింది. ఇందిరమ్మ గృహాలు సత్వరమే నిర్మాణాలు చేసుకోవాలని తెలపడం జరిగింది అదేవిధంగా గ్రామ సభకు హాజరైన గ్రామ ప్రజలకు సర్ నమోదు ప్రక్రియ పై అవగాహన కలిగించి, ఎవరిదైనా పేర్లు ఓటర్ లిస్ట్ నందు నమోదు కానిచో లేదా ఏమైనా తప్పులు ఉన్నట్లయితే సరిదిద్దుకొనుటకు అవకాశం కలదని, సంబంధిత వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని పంచాయతీ కార్యదర్శి, బిఎల్ఓ లకు సూచించడం జరిగింది. అనంతరం మొబైల్ యాప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణను పరిశీలించి రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. ఇట్టి పర్యటనలో ఎంపిడిఓ వెంట గ్రామ సర్పంచ్లు కామెర మనోహర్, కే.సాగరిక వెంకటేశ్వర గౌడ్, పంచాయతీ కార్యదర్శి , పి సురేష్, బి శ్రావణ్ కుమార్ జీపీవో స్వామి బిఎల్వోలు ఇతర శాఖల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

సర్పంచ్ నేనా వత్ రవి నాయక్..



**మహేశ్వరం, సెప్టెంబర్ 3, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** గర్భిణీలు పౌష్టికాహారాన్ని విధిగా తీసుకోవాలని పెద్దమ్మ తండా సర్పంచ్ నెనావత్ రవి నాయక్ తెలిపారు. గురువారం పెద్దమ్మ తండాలో పోషక వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి నాయక్ మాట్లాడుతూ.. ఆకుకూరలు, కూరగాయలలో పౌష్టిక పదార్థాలు ఉంటాయని తెలిపారు. రోగ నిరోధక శక్తిని పెంచే చిరుధాన్యాలు బలమైన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. పోషకాహార పదార్థాలు తీసుకుంటే రక్తహీనత కలగకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్రీదేవి, టీచర్లు ధనలక్ష్మి, సంతు వార్డు సభ్యులు గోపాల్ నాయక్, శ్రీను నాయక్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాంటిసోరి హై స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్ 3 :** ఈరోజు నెక్కొండ మాంటిస్సోరి హైస్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. కృష్ణుడు, రాధ వేషాల్లో విద్యార్థులు అలరించారు. ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి, కరస్పాండెంట్ అంజన్ రెడ్డి, ట్రెజరర్ ఆనందరావు పాల్గొన్నారు.

## హరిపురం గ్రామంలో ఘనంగా వన భోజన మహోత్సవం

సర్పంచ్ గారవేణి విజయ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 3 ఓదెల మండలం హరిపురం గ్రామంలో గురువారం వన భోజన మహోత్సవాన్ని గ్రామ ప్రజలందరూ ఐక్యంగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుణ దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిపించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు మంచి దిగుబడులు రావాలని, గ్రామం సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ప్రార్థించారు. అనంతరం గ్రామ ప్రజలందరూ తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఐకమత్యంతో వన భోజన మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

## అంబరాన్ని తాకిన కృష్ణాష్టమి వేడుకలు

అలరించిన గోపికలు,శ్రీ కృష్ణ వేషధారణలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్)** : అబాల గోపాలాన్ని అలరించే శ్రీ కృష్ణాష్టమి వేడుకలు బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో గురువారము ఘనంగా జరిగాయి. శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ తో పాటు మదర్ తెరిసా హైస్కూల్ విద్యార్థులు గోపికలు, కృష్ణుని వేషధారణలో అందంగా ముస్తాబై ఈ వేడుకల్లో పాల్గొని కనుల విందు చేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో జరిగిన ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ కే.రామలక్ష్మి ప్రారంభించారు.విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడానికి సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు పోటాపోటీగా పోటీపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న మిత్రునికి తోటి మిత్రుల ఆర్థిక సహాయం అందజేత



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** 1990–91 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బి.గంగయ్య పక్షవాతంతో అనారోగ్యం బారిన పడి ఇంటికి పరిమితం అయ్యారు. విషయం తెలుసుకున్న ఆనాటి మిత్రులు తమ వంతు సహకారంగా ఆర్థికంగా రూ 1,48,000 వేల రూపాలను వారి కుటుంబానికి అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పూర్వ స్నేహిడికి మనో ధైర్యం కల్పించారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో సైతం బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనాటి పూర్వ విద్యార్థులు ఖాలీమొద్దీన్, కమలాకర్,సంజీవ్ థామస్,లింగోజీ, దీపక్,నర్సయ్య,మంజుల,సరిత తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్.) రాష్ట్ర 9వ మహాసభలపోస్టర్స్ ఆవిష్కరణ



**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు::** రమేష్ మాసాని ఆధ్వర్యంలో భీమారం మండలం పోలంపల్లి లో రైతులు నాయకులు ఆవిష్కరణ పోలంపల్లి ఏ.ఐ కేఎం.ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయటం జరిగింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 8, 9 న జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐ కేఎంఎస్ స్టేట్ కమిటీ జిల్లా కమిటీ. పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం కడాల నక్క తిరుపతి మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర కష్టాలతో ఎదుర్కొంటోందని అన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, డీజిల్, పెట్రోల్, విద్యుత్ తదితర సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదన్నారు. కౌలు రైతులకు పోడు భూమి రైతులు గుర్తింపు లేకపోవడం, రుణభారం పెరగడం, రైతుల ఆత్మహత్యలు కొనసాగుతుండడం ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనమని అన్నారు. వ్యవసాయ కూలీల పరిస్థితి కూడా అత్యంత దయనీయంగా మారిందని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం, కనీస వేతనాలు కూలీలకు అమలు కాకపోవడం వల్ల వ్యవసాయ కూలీలు జీవనోపాధి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేయాలని, వ్యవసాయ కూలీలకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించాలని, కనీస వేతనాలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికాతో సహా ఇతర దేశాలతో కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకుంటున్న విదేశీ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు భారత వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందాల కారణంగా విదేశాల నుంచి వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు పెరిగి దేశీయ రైతులు పండించిన పంటలకు మార్కెట్ దెబ్బతింటుందని, గిట్టుబాటు ధరలు మరింత తగ్గే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే ఇటువంటి వాణిజ్య విధానాలు రైతాంగ ప్రయోజనాలకు పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. రైతుల జీవనోపాధిని దెబ్బతీసే అమెరికాతో సహా ఇతర దేశాలతో కుదుర్చుకున్న వ్యవసాయ సంబంధిత విదేశీ వాణిజ్య ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని, దేశీయ వ్యవసాయాన్ని రక్షించే విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబించాలని డిమాండ్.....,,చేశారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో మంచిర్యాలలో జరగనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్.) రాష్ట్ర 9వ మహాసభలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి, రైతు ఉద్యమాలను మరింత బలోపేతం చేసే కార్యాచరణను రూపొందిస్తామని చెప్పారు. మహాసభల్లో రైతులకు గిట్టుబాటు ధరల సాధన, రైతుల రుణమాఫీ, కౌలు రైతుల హక్కులు, భూమిలేని పేదలకు భూమి పంపిణీ, వ్యవసాయ కూలీల సమస్యలు, ఉపాధి హామీ చట్టం పటిష్ట అమలు, సాగునీటి సమస్యలు, ప్రభుత్వాల రైతు–కూలీ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చేపట్టాల్సిన ఉద్యమాలు, భవిష్యత్ రైతు–కూలీ పోరాటాల కార్యాచరణపై విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఏ ఐ కేఎంఎస్ జిల్లా నాయకులు స్టేట్ కమిటీ నాయకులు.లాల్ కుమార్, ఐ ఎఫ్ టి యు. డివిజన్ నాయకులు. రమేష్ మాసాని, నక్క మల్లేష్ , గోనెపెద్ద రాజు, నక్క రమేష్, జనగామ నవీన్, నక్క రాజన్న, గోన సంపత్, నక్క చిన్న రాజయ్య, చిట్యాల సమ్మయ్య, నక్క వేణు, నక్క సంపత్, నక్క సతీష్, తదితరులు సాయిరాంపాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా చెన్నూరులోని శివాలయం ముందు రావి చెట్టు కొట్టి వేయమని పర్మిషన్ ఇచ్చింది ఎవరు భక్తుల ఆందోళన



**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు :** స్థానికంగా ఎంతో ప్రసిద్ధి చెందింది ముఖ్యంగా ఈ ప్రాంతంలో దశాబ్దాల చరిత్ర గల ప్రాముఖ్య దేవాలయం వాతావరణం కలిగిస్తున్నాయి అగస్త్యేశ్వర స్వామి ముందు ఉన్న 200 సంవత్సరాలు పైగా. నిత్యం పూజలు అందుకుంటున్న ముందు రావి చెట్టును నరికి వేశారు. నరికి వేయమని పర్మిషన్ ఇచ్చింది ఎవరు. భక్తుల ఆవేదన దేవాలయం లోని అఖండ జ్యోతిని సుమారు 410 సంవత్సరాల క్రితం జక్కేపల్లి సదాశివయ్య అనే బ్రాహ్మణ పూజారి మొదటిసారిగా ఆ జ్యోతినివెలిగించారు.ముఖ్య వివరాలు:మొదటిసారి వెలిగించింది: జక్కేపల్లి సదాశివయ్య,నిర్వహణ బాధ్యత: సదాశివయ్య తర్వాత ఈ నిత్య దీపాన్ని ఆరిపోకుండా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం నూనె/నెయ్యి పోస్తూ వారి వారసులు (కుమారులు, మనవలు తర్వాతి తరాల వారు) పర్యవేక్షిస్తున్నారు.ప్రత్యేకత: ఈ దీపం నాటి నుంచి నేటి వరకు నిరంతరం దేదీప్యమానంగా వెలుగుతూనే ఉంది అంత పవిత్రత మన చెన్నూర్ లో ఉన్నందుకు ఎన్నో పుణ్యాలు చేసుకుంటే కానీ మనకు దక్కదు అలాంటిది చెన్నూర్ శివాలయం ముందున్న రావిచెట్టు రెండువందల సంవత్సరాలు పైగా ఉన్న చెట్టుని కొట్టేసేయటానికి పర్మిషన్ ఎవరు ఇచ్చారు. చెట్టును శివాలయంలో ఉన్న అయ్యగార్లకు చెప్పకుండా అయ్యగార్లు అందరూ ఊరికి వెళ్లిన సమయంలో కొట్టి వేశారని చెబుతున్నారు. ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా కొట్టేసిన వారికి తగిన శిక్ష చట్టపరంగా పడలని వారిని కోరుతున్నాము గవర్నమెంట్ ఉద్యోగులు ఎవరైనా ఈ చెట్టును కొట్టమని చెప్పినట్లయితే వారిని సస్పెండ్ చేయాలని శివాలయ భక్తులు అయ్యగార్లు చెన్నూరు ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటం ఉధృతం చేస్తాం

కాంగ్రెస్ హామీల అమలుకు దశలవారీ ఆందోళనలు

రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం

విఫలం: గంప గోవర్ధన్, వి.జి.గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి దోమకొండ, సెప్టెంబర్ 2 :(పోరు తెలంగాణ న్యూస్:)** : ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రతిపక్ష హోదాలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి వి.జి.గౌడ్ అన్నారు. ప్రజల్లో ప్రభుత్వ వైఫల్యాలపై విస్తృత అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దోమకొండలోని పెద్దమ్మ గుడి వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కామారెడ్డి నియోజకవర్గ రైతు సదస్సులో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. దశలవారీగా ఆందోళనలు ప్రభుత్వంపై వివిధ దశల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నేతలు తెలిపారు. సోమవారం అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాల్లో కాంగ్రెస్ 420 హామీల అమలుపై సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని కార్యకర్తలకు సూచించారు. ఈనెల 4న బీబీపేట మండల కేంద్రంలో మహిళల ఆధ్వర్యంలో, 5న కామారెడ్డి నిజాంసాగర్ చౌరస్తాలో విద్యార్థులు, యువతతో ఆందోళన నిర్వహించనున్నట్లు చెప్పారు. 7న మాచారెడ్డిలో నిరసన కార్యక్రమం, 8న ప్రతి గ్రామం, మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించే కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. 10న కామారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు చేపట్టనున్న సమ్మెకు బీఆర్ఎస్ కార్యకర్తలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అరుణ వైకుంఠధామాల్లో పారిశుధ్య పరిస్థితులపై కూడా ఆందోళనలు చేపడతామని తెలిపారు.

**యూరియా కోసం రైతుల ఆరాటం**

రైతులకు అవసరమైన సమయంలో యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని గంప గోవర్ధన్, వి.జి.గౌడ్ ఆరోపించారు. యూరియా సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. అప్రకటిత విద్యుత్ కోతల కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని అన్నారు. మక్కలు కొనుగోలు చేసేందుకు సరైన ఏర్పాట్లు లేక రైతులు ఆందోళన చెందుతున్నారని మండలాల పార్టీ అధ్యక్షులు పేర్కొన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామన్న హామీని ప్రభుత్వం అమలు చేయడం లేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచన పాలన సాగిస్తోందని ఆరోపించారు.

**సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించాలని గంప గోవర్ధన్ కార్యకర్తలకు సూచించారు. పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చేపడుతున్న పోరాటాలను వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గతంలో బీఆర్ఎస్‌లో ఉండి పదవులు, కాంట్రాక్టులు, ఇతర రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లో చేరిన వారిని తిరిగి పార్టీలో చేర్చుకోవద్దని మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, కామారెడ్డి మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ గోదావరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచాల శేఖర్, మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రేమ్‌కుమార్, మండల అధ్యక్షుడు గంద్ర మధుసూదన్, మాజీ ఎంపీపీలు బాలమణి, శారద, ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, గజవాడ శ్రీకాంత్, బోరెడ్డి కిషన్, పాలకుర్తి శేఖర్, సంగమేశ్వర్ సర్పంచ్ రావులపల్లి శ్రీనివాసరావు, అంచనూర్ సర్పంచ్ జనగామ నరేష్, అంబర్‌పేట సర్పంచ్ ఆరుట్ల కవిత, అనిల్, సీతారాంపల్లి సర్పంచ్ వెన్నెల భాగ్యశ్రీ, సిద్ధ రాములు, ఆశిశెట్టి పోచయ్య, కుంచాల సత్యనారాయణ, అశోక్, లక్ష్మి, కడారి రమేష్, సాహెబ్‌గారి విజయ్, సుధాకర్‌తో పాటు కామారెడ్డి, దోమకొండ, బీబీపేట, బిక్కనూరు, మాచారెడ్డి, రాజంపేట, పాల్వంచ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఈడీ పేలుడులో మృతి చెందిన మడకం నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలంసెప్టెంబర్ 3, పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భద్రాచలం నియోజకవర్గం లో వెంకటాపురం మండలం కర్రిగుట్ట సమీపంలో బుధవారం నాడు జరిగిన విషాదకర ఐఈడీ పేలుడు ఘటనలో మృతి చెందిన మడకం నాగేశ్వరరావు కుటుంబాన్ని భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పరామర్శించారు. వెదురు బొంగుల కోసం అడవికి వెళ్లిన సమయంలో ఐఈడీ పేలడంతో మడకం నాగేశ్వరరావు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వెంకటాపురం మండలానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

కలెక్టర్ కె. హరిత....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 03: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో గురువారం జిల్లా కలెక్టర్ కె.హరిత సమీక్ష సమావేశం నిర్వహించారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, జిల్లా అటవీ అధికారి బాలమణి, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ డివిజన్ అటవీ అధికారులు భార్గవ్, అప్పయ్యలతో కలిసి వివిధ శాఖల పనులు, అటవీశాఖ అనుమతుల పురోగతిని సమీక్షించారు. భూముల రీ సర్వేలో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య వివాదాస్పద భూములపై జాయింట్ సర్వే నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద మంజూరైన గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని, అటవీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. లింగాపూర్ మండలంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రహరీ గోడ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన బీటీ రోడ్లు, వంతెనలు, కల్వర్టు పనులకు అటవీ శాఖ అనుమతులు వేగంగా పొందాలని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలోని రహదారులు, గ్రామపంచాయతీ భవనాలు, మండల సమాఖ్య భవనాలు, సీసీ రోడ్ల పనులను వేగవంతం చేయాలని, బీఎస్ఎన్ఎల్, జియో సెల్ టవర్ల నిర్మాణ అనుమతులు పొంది మారుమూల గ్రామాలకు నెట్‌వర్క్ సేవలు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

బోనాల ఉత్సవాలలో పాల్గొన్న నాయకులు..





**మహేశ్వరం, సెప్టెంబర్ 3, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** పోచమ్మ బోనాలు గురువారం అంగరంగ వైభవంగా మహేశ్వరం గ్రామ ప్రజలు బోనాలు, నైవేద్యాలను సమర్పించి మొక్కలను చెల్లించుకున్నారు. ప్రతి ఏటా మహేశ్వరంలో నిర్వహించే మంఖాలమ్మ, కోట మైసమ్మ, పోచమ్మ బోనాలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా నిర్వహిస్తారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కలను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, మాజీ సర్పంచ్ ఆనందం, మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, సీనియర్ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, అంబయ్య యాదవ్, నాయకులు నిమ్మగూడెం సుధీర్ గౌడ్, పోల్కం బాలయ్య, అదిల్ అలీ, బాల్ రాజ్, కృష్ణ యాదవ్, కటికల శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

## నాగంపేట్ ఎం పి యు పి ఎస్ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ముప్కాల్ మండలంలోని నాగంపేట్ గ్రామంలో ఎం పి యు పి ఎస్ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల నృత్యాలు ఆటపాటలు,ఉట్టి కొట్టడం,కృష్ణాష్టమి వేడుకలకు సంబంధించిన కార్యక్రమాలు విద్యార్థులు ఉపాధ్యాయుల చేత జరిపారు. సర్పంచ్ దాసరి గంగాధర్,పాఠశాల హెచ్ఎం లక్ష్మణ్, వార్డు సభ్యులు ముత్తెన్న,సాయి గణేష్,ఎఫ్ ఎ గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నారుల భద్రతకు మరింత పటిష్ట చర్యలు భద్రతా విభాగం ఏర్పాటు: ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం సెప్టెంబర్ 3 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** తెలంగాణ రాష్ట్ర మహిళా భద్రతా విభాగం ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా మహిళా భద్రతా విభాగంను నూతనంగా ఏర్పాటు చేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలను అరికట్టడం, బాధితులకు తక్షణ సహాయం అందించడం, కేసుల దర్యాప్తు మరియు పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్, పునరావాసం తదితర కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించడం జిల్లా మహిళా భద్రతా విభాగం ప్రధాన బాధ్యతలుగా ఉంటాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా మహిళా భద్రతా విభాగం సభ్యులతో సమావేశమై వారి విధులు, బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. మహిళలు, బాలికలు మరియు చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, బాధితులకు అండగా నిలవాలని సూచించారు.జిల్లాలో ఇప్పటికే పనిచేస్తున్న మహిళా భద్రతా బృందాలు, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం, మహిళా పోలీస్ స్టేషన్, కౌన్సెలింగ్ కేంద్రాలు తదితర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ మహిళలు, చిన్నారుల భద్రతకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని తెలిపారు.మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణతో పాటు, నమోదైన కేసుల దర్యాప్తు మరియు పర్యవేక్షణలో నాణ్యతను పెంచాలని, బాధితులకు అవసరమైన చట్టపరమైన సహాయం, కౌన్సెలింగ్ మరియు ఇతర సహాయ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ ఇ.శ్రీనివాస్, ఎస్సై శ్రీనివాస్, ఏఎస్ఐ కస్తూరి, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ఓదెల మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హరిత మిత్ర అవార్డు గ్రహీత దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో "వ్యవసాయ విధ్వంసం"పై రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రైతులకు రైతు భరోసా, రైతు బీమా సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి సౌకర్యాలతో రైతులకు అండగా నిలిచాయని పేర్కొన్నారు. మూడు పంటలకు రైతు భరోసా అందించకుండా, రైతు బీమాను నిలిపివేయడం దారుణమన్నారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. మాజీ జెడ్పీటీసీ గంట రాములు యాదవ్ మాట్లాడుతూ.. లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. వెయ్యి రోజుల పాలనలో కొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన దాఖలాలు లేవని విమర్శించారు. మండలంలోని రైతు బీమా 17 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి వంటి పథకాలు అమలు చేసి ప్రజలకు భరోసా కల్పించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, యూత్ మండల అధ్యక్షులు మ్యాడగొని శ్రీకాంత్ గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి శ్రీనివాస్ , అరెల్లి మొండయ్య,బోడకుంట నరేష్, సర్పంచులు రవియాదవ్, విజయ నాగరాజు యాదవ్, జీల రమేష్, బిఆర్ఎస్ నాయకులు బుద్దె కుమార్, తీర్థాల కుమార్, రాచర్ల కుమార్, కొలనూరు ఉప సర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి ఉప్పుల సంపత్ ,సూత్రాలు శ్రావణ్, గడ్డం శ్రావణ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# తిర్యాణి అడవుల్లో ఎలుగుబంట్ల దాడి



మేకల కాపరికి గాయాలు....

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 03: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం రోంపల్లి పంచాయతీ పరిధిలోని నాయకపుగూడ గ్రామానికి చెందిన మోడితే శంకర్(54)పై మూడు ఎలుగుబంట్లు దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. సమీప అటవీ ప్రాంతంలో మేకలు మేపుతున్న సమయంలో అకస్మాత్తుగా ఎలుగుబంట్లు దాడి చేశాయి. బాధితుడు కేకలు వేయడంతో సమీపంలోని పశువుల కాపరులు, రైతులు స్పందించి కేకలు వేస్తూ ఎలుగుబంట్లను అడవిలోకి తరిమికొట్టారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన శంకర్‌ను చెలిమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# కెరమెరిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం




**పోరు తెలంగాణ సెప్టెంబర్ 03 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి. కొమురం భీం ఆసిఫాబాద్ నియోజకవర్గం కెరమెరి మండల పార్టీ కార్యాలయంలో అజ్మీరా శ్యామ్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. పార్టీ బలోపేతం, రాబోయే కార్యక్రమాల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై నాయకులు చర్చించారు. ప్రజలకు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. అజ్మీరా శ్యామ్ నాయక్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కెరమెరి మండల అధ్యక్షుడు జునైత్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేపల పెంపకంతో అదనపు ఆదాయ

లబ్ధిదారులకు చేప పిల్లల పంపిణీ.....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 03: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గురువారం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరిగింది. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని వీబీజీ రామ్‌జీ పథకం కింద చేపట్టిన పంట కుంటలు, నీటి కుంటలు, ఊట కుంటలకు ప్రధానమంత్రి కేఏఎస్‌వై ద్వారా జల్ జీవిక స్వచ్ఛంద సంస్థ ఈ చేప పిల్లలను అందించింది. జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి లబ్ధిదారులకు చేప పిల్లలను పంపిణీ చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, ఉపాధి కూలీలు తమ వ్యవసాయ భూముల్లోని ఊట కుంటలు, నీటి కుంటలు, పంట కుంటల్లో చేపల పెంపకం చేపట్టి అదనపు ఆదాయంతో ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవచ్చని కలెక్టర్ హరిత తెలిపారు. జల్ జీవిక స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి చేప పిల్లలను అందించడం అభినందనీయమని, లబ్ధిదారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### బూరుగూడ పాఠశాలలో

# అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నాణ్యమైన బోధనకు సూచనలు.....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 03: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం బూరుగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు, విద్యార్థుల హాజరు పట్టికలు, బోధన తీరు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను సులభంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు బోధన అందించి వారి అభ్యసన సామర్థ్యం మెరుగుపరచాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం, నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన వాతావరణాన్ని పాఠశాలలో కల్పించాలని తెలిపారు.

# శివపూర్‌లో అంగన్వాడీ భవన ప్రారంభం

రజక సంఘం సమస్యలపై హామీ ఇచ్చిన ఎమ్మెల్యే హరీష్ బాబు....





**పోరు తెలంగాణ సెప్టెంబర్ 03: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో రజక సమాజం సమస్యలను సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు దృష్టికి రజక సంఘం నాయకులు తీసుకెళ్లారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన 250 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు కావడం లేదని, రజకులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. వచ్చే వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యలను లేవనెత్తి పరిష్కారానికి కృషి చేస్తానని హరీష్ బాబు హామీ ఇచ్చారు. అదే రోజు బారెగూడ గ్రామపంచాయతీ పరిధిలోని శివపూర్‌లో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని హరీష్ బాబు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకం నిధులతో రూ.12 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించారు. సర్పంచ్ కోట వేణుగోపాల్‌తో కలిసి భవనాన్ని ప్రారంభించిన హరీష్ బాబు, పిల్లలు, గర్భిణీ మహిళలకు పౌష్టికాహార లోపం లేకుండా ఐసీడీఎస్ పథకాన్ని ప్రభుత్వం చేపడుతుందని, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్మాణంలో ఎదురైన ఆటంకాలను అధిగమించి పనులు పూర్తి చేసినట్లు సర్పంచ్ వెల్లడించారు. గ్రామపంచాయతీ బీటీ రోడ్డు రెన్యూవల్, శివపూర్ ప్రాథమిక పాఠశాల నూతన భవనం మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు.

# రెవెన్యూ, ఇందిరమ్మ ఇళ్లు, సర్వే-రీ సర్వే సమస్యలపై సమగ్ర సమీక్ష




**కొత్తగూడెం సెప్టెంబర్ 3 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం (ఉమ్మడి ఖమ్మం) జిల్లాల పరిధిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, సర్వే-రీ సర్వే, కేడస్ట్రల్, నాన్ కేడస్ట్రల్ గ్రామాల సమస్యలు, రెవెన్యూ-అటవీ శాఖల మధ్య ఉన్న సరిహద్దు వివాదాలపై గురువారం సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రెండు జిల్లాల పరిధిలోని వివిధ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు సంబంధించిన భూ సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసే దిశగా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వెంటనే పరిష్కరించాలని, నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల వారీగా సర్వే-రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు కేడస్ట్రల్, నాన్ కేడస్ట్రల్ గ్రామాలకు సంబంధించిన భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. రెవెన్యూ మరియు అటవీ శాఖల మధ్య ఉన్న సరిహద్దు వివాదాలను సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించి, వాస్తవ పరిస్థితులను గుర్తించి సమస్యలకు పరిష్కారం చూపాలని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యల కారణంగా సామాన్య ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పినపాక నియోజకవర్గ పరిధిలో రెవెన్యూ, అటవీ సరిహద్దులు, సర్వే-రీ సర్వేకు సంబంధించిన సమస్యలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో భూములకు సంబంధించిన సమస్యల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. పినపాక నియోజకవర్గంలోని కేడస్ట్రల్, నాన్ కేడస్ట్రల్ గ్రామాల్లో సర్వే-రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రెవెన్యూ-అటవీ సరిహద్దులకు సంబంధించి ప్రజలకు స్పష్టత కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజల భూ హక్కులు, భూ రికార్డుల విషయంలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రెవెన్యూ, అటవీ శాఖలకు సంబంధించిన సరిహద్దు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సమావేశంలో రెండు జిల్లాల పరిధిలోని రెవెన్యూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పరిస్థితి, సర్వే-రీ సర్వే పురోగతి, కేడస్ట్రల్, నాన్ కేడస్ట్రల్ గ్రామాల వివరాలు, రెవెన్యూ-అటవీ సరిహద్దు వివాదాలపై అధికారులు సమగ్ర వివరాలను మంత్రికి, ఎమ్మెల్యేలకు వివరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు కునంనేని సాంబశివరావు, జారే ఆదినారాయణ, కోరం కనకయ్య , రామ్‌దాస్ నాయక్ తెల్లం వెంకట్రావు గ మట్టా రఘుమయి జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ, జిల్లా ఎస్పీతో పాటు ఖమ్మం జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి బీ ఆర్ ఎస్ పార్టీ పోరుబాట

అబద్ధపు హామీలతో అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో గోరంగా విఫలం.


విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ నిరంతర పోరాటం చేస్తుంది.

బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్.

**పోరు తెలంగాణన్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 3 :** కాంగ్రెస్ పార్టీ 420 మోసాలపై బీఆర్ఎస్ చేపట్టిన పోరాటంలో భాగంగా గురువారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో విద్యార్థులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ ఆదర్శ్ రెడ్డి తో కలిసి బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.. జీవో 97ను రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి: బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్. కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ విమర్శించారు. విద్యార్థులు, యువతకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున నిరంతరం పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, కాలేజీ విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, అర్హులైన నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి, అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు. అదేవిధంగా జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడకుండా, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. విద్యార్థులు, యువత హక్కుల కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విద్యార్థి, యువజన నాయకులు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, విద్యార్థులు, ఎంవీపీఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# జుక్కల్‌లో ఆహార భద్రతాధికారి తనిఖీలు





**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి:సెప్టెంబర్ 03.(పోరు తెలంగాణ న్యూస్:) :** నిబంధనలు పాటించని ఆహార వ్యాపార సంస్థలపై చర్యలు -- ఆహార భద్రతాధికారి విక్రమ్ జుక్కల్ పట్టణంలో ఆహార భద్రతాధికారి విక్రమ్ ఆధ్వర్యంలో గురువారం కిరాణా, డిస్ట్రిబ్యూషన్ షాపులు, బేకరీలు, స్వీట్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా పలు ఆహార వ్యాపార సంస్థలు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అదేవిధంగా కొన్ని ఆహార ఉత్పత్తులపై లేబుల్ నిబంధనలు పాటించకపోవడం, తయారీ తేదీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ నంబర్ వంటి వివరాలు లేకపోవడాన్ని గుర్తించి, సంబంధిత వ్యాపారులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.బేకరీల్లో అపరిశుభ్ర వాతావరణం ఉన్నట్లు గుర్తించడంతో సంబంధిత నిర్వాహకులకు మెరుగుదల నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆహార భద్రతాధికారి విక్రమ్ మాట్లాడుతూ, ఆహార వ్యాపార సంస్థల నిర్వాహకులు తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ పొందాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయ సమయంలో పరిశుభ్రతా ప్రమాణాలను పాటించాలని తెలిపారు. ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై తయారీ తేదీ, గడువు తేదీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ నంబర్ తదితర తప్పనిసరి వివరాలు స్పష్టంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా జిల్లాలో ఆహార వ్యాపార సంస్థలపై తనిఖీలు కొనసాగుతున్నాయని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న రోజుల్లో తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆహార వ్యాపార సంస్థల నిర్వాహకులు అధికారుల సూచనలు పాటించి, పరిశుభ్రతా ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని ఆహార భద్రతాధికారి విక్రమ్ సూచించారు.

# "ఉదారత స్వభావాన్ని మరోసారి చాటుకున్న శోభారాణి "




**పోరు తెలంగాణ నెక్కొండ సెప్టెంబర్ 3 :** ఈరోజు జిల్లా పరిషత్ హై స్కూల్ చంద్రుగొండ మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చంద్రుగొండ విద్యార్థిని విద్యార్థులకు మండల ప్రాథమిక పాఠశాల అప్పారావుపేట లో ఎస్జిటి ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న శోభారాణి తన దాన స్వభావాన్ని చాటుకున్నారు దీనిలో భాగంగా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ గ్రామ సర్పంచ్ కవిత ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పచ్చదనం పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా కన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 03: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గురువారం అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కన్నెపల్లి నుంచి కనికి వెళ్లే ప్రధాన రహదారి వెంట మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. రహదారుల వెంట మొక్కలు నాటడం వల్ల పచ్చదనం పెరగడంతో పాటు భవిష్యత్‌లో ప్రయాణికులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని సర్పంచ్ మోర్లె పార్వతి తెలియజేశారు. నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షిస్తామని, గ్రామపంచాయతీ పరిధిలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోర్లె సమత, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, ఎఫ్ఏ, మేట్, యువకులు, గ్రామపంచాయతీ లేబర్స్, ఉపాధి హామీ పథకం కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా ప్రణాళిక బద్ధంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 3, 2026 :** ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే నేపథ్యంలో నీటి సరఫరా ప్రణాళికబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి.రాములు, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి నీటిపారుదల, వ్యవసాయ, పంచాయితీ, మత్స్య, పర్యాటక శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి సరఫరా చేసేందుకు ప్రణాళిక కార్యాచరణ రూపొందించి ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. చెరువులకు సమీప అటవీ ప్రాంతాలలో ఎలాంటి ఆక్రమిత చర్యలకు పాల్పడకుండా నిబంధనల ప్రకారం అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ, రెవెన్యూ, అటవీ అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావం ఉన్నందున నీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నీటి విడుదలలో ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ తదుపరి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థలలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా,సెప్టెంబర్ 3, 2026:** విద్యాభివృద్ధిలో భాగంగా విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన చేయాలని తెలిపారు. పాఠశాలలో విద్యారుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, ఓటర్లు సమర్పించిన వివరాల పరిశీలన అంశాలను పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి వారు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా చర్యలు తీసుకొని, ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ బికర్ణదాస్ లతో కలిసి తహసిల్దార్





కార్యాలయాన్ని సందర్శించి భూముల రీ సర్వే, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. రీ-సర్వే ప్రక్రియలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్, విలేజ్ రిజిస్టర్‌లలో వివరాలు నమోదు చేస్తూ, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రీ-సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నెన్నెల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి భూముల రీ సర్వే, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, విచారణ కార్యక్రమాల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అదనపు గదుల పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయని, త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. భోజనశాల, వంటశాల లను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామ శివారులో గల భూములలో రైతులు వరి సాగు చేస్తున్న విషయాన్ని గమనించి వారితో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని, అధిక సాగునీటి అవసరం ఉన్న వరి సాగుతో నష్టపోయే ప్రమాదం ఉందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 3, 2026:** ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో వచ్చే సంవత్సరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామ అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, ప్రజలకు ఉపయోగకరంగా ఉండే పనులను ప్రణాళికలో చేర్చాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై గ్రామస్థుల అభిప్రాయాలను స్వీకరించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బ్లూ డాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు





ఐ.పద్మజతో కలిసి విద్యార్థులకు 30 సైకిళ్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన విద్యా వాతావరణం, నాణ్యమైన బోధన అందుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పడే విధంగా బ్లూ డాన్ స్వచ్ఛంద సంస్థ సైకిళ్లను అందించి సామాజిక బాధ్యతతో వ్యవహరించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగు, మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మే నెలలో టూర్ ప్లాన్ చేస్తున్నారా సమ్మర్లో ఈ బెస్ట్ ప్లేసెస్ మిస్సవ్వకండి







మే నెలలో భారతదేశంలోని ఈ గమ్యస్థానాలు చల్లని వాతావరణం, సుందరమైన ప్రకృతి దృశ్యాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఊటీ, కొడైకానల్, మున్నార్‌లలోని కొండల సౌందర్యం, కన్యాకుమారిలో సముద్ర సంగమం, యెలగిరిలో నిర్మానుష్య వాతావరణం ప్రతి పర్యాటకుడికీ విభిన్న అనుభవాలను పంచుతాయి. ఈ సమ్మర్ సెలవులను ఈ ప్రదేశాల్లో గడపడం ద్వారా మీరు ప్రకృతితో మమేకమై, మరపురాని జ్ఞాపకాలను సృష్టించుకోవచ్చు.

### 1.యెలగిరి, తమిళనాడు

తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

1.యెలగిరి, తమిళనాడు తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

**1 / 5**

### 2. కొడైకానల్, తమిళనాడు

తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, “కొండల యువరాణి”గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

2. కొడైకానల్, తమిళనాడు తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, “కొండల యువరాణి”గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

**2 / 5**

### కన్యాకుమారి, తమిళనాడు

భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది. కన్యాకుమారి, తమిళనాడు భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది.

**3 / 5**

### ఊటీ, తమిళనాడు

తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. దోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది. ఊటీ, తమిళనాడు తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. దోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది.

**4 / 5**

### 3. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్

డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి.

# చెక్ బౌన్స్ కేసుల్లో నిందితుడికి శిక్ష విధించిన భద్రాచలం జేఎఫ్‌సీఎం కోర్టు

**భద్రాచలం సెప్టెంబర్ 3 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** 2019 సంవత్సరంలో ఖమ్మం చెందిన కాంట్రాక్టర్ కిలారు శ్రీనివాసరావు వివిధ దఫాలుగా మొత్తం రూ.22 లక్షలు లక్ష్మీ పురం గ్రామానికి చెందిన పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మాజీ ఉపసర్పంచ్ దగ్గర అప్పు తీసుకున్నాడు తర్వాత 3 చెక్కు లు ఇవ్వటం జరిగింది. బ్యాంక్ లో వేయగా బౌన్స్ అయ్యాయి. దీంతో ఫిర్యాదుదారు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కిలారు శ్రీనివాసరావుపై భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో చెక్ బౌన్స్ కేసులు దాఖలు చేశారు. ఈ కేసుల్లో వాదోపవాదాలు పూర్తయిన అనంతరం, గురువారం నాడు జేఎఫ్‌సీఎం భద్రాచలం కోర్టు న్యాయమూర్తి శివ నాయక్ తీర్పు వెలువరించారు. నిందితుడికి మూడు కేసుల్లో ఒక్కో కేసుకు ఆరు నెలల చొప్పున జైలు శిక్ష విధిస్తూ, చెక్కుల మొత్తాన్ని కూడా చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఫిర్యాదుదారు తరఫున ప్రముఖ సీనియర్ న్యాయవాది ముత్యాల కిషోర్ వాదనలు వినిపించారు.

# హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 2, 2026:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- 2026లో నోటీసుల జారీ అనంతరం సంబంధిత ఓటర్ల నుండి స్వీకరిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, ప్రత్యేక ఉపపాలనాధికారి చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, డి.ఎ.ఓ. రమేష్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ--2026లో హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ క్రమంలో మార్కింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల విచారణ వేగవంతం చేయాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. జాబితాలో గల ఓటర్లు తమ వివరాలను సమర్పించేలా రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా చర్యలు తీసుకోవాలని, ఎస్.ఐ.ఆర్.--2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు





**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 3, 2026:** జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్, నస్పూర్ తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. తాండూర్ తహసీల్దార్ కార్యాలయంలో రాబోయే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన పురోగతి పనులు, రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారులు చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పనులను నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు అనంతరం నస్పూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ఐఆర్ పనుల పురోగతి, 22-ఏ భూములకు సంబంధించిన పనులను సమీక్షించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని, 22-ఏకు సంబంధించిన అంశాలను పరిశీలించి పెండింగ్ పనులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.మంచిర్యాల రాజస్వ మండల అధికారి నూతన కార్యాలయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించి కార్యాలయ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉషోదయ స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**పోరు తెలంగాణ, కోటపల్లి, సెప్టెంబర్ 3 :** కోటపల్లి ఉషోదయ స్కూల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అంగరంగ వైభవం గా నిర్వహించారు . విద్యార్థుల చిన్ని కృష్ణుని గోపికమ్మల వేషాధారణ అలరించాయి. పాఠశాల లో పండగ వాతావరణం నెలకొంది. పాఠశాల ఒక బృందావనంగా మారిపోయింది. బుడిబుడి నడకల విద్యార్థుల గోపిక కృష్ణుని వేషధారణ అలరించాయి. పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయి ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భద్రాచల రైల్వే లైన్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

## క్యాబినెట్ ఆమోదం 2,900కోట్లు కేటాయింపు



**భద్రాచలం సెప్టెంబర్ 3 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు** : భద్రాచలానికి రైలు ప్రయాణాన్ని సులభతరం చేసే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పాండురంగపురం నుంచి మల్కన్గిరి వరకు 173 కిలోమీటర్ల రైల్వే మార్గాన్ని రూ.2,900 కోట్లతో నిర్మించనున్నారు. 2032 నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మార్గంలో 13 కొత్త రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతో భక్తులు నేరుగా భద్రాచలం చేరుకునే అవకాశం కలుగుతుంది. మొత్తం పొడవు: సుమారు 173.6 కిలోమీటర్లు.అంచనా వ్యయం: దాదాపు రూ. 2,864 కోట్లు.లక్ష్యం: ఈ ప్రాజెక్టును 5 ఏళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.రైళ్ల వేగం: ఈ మార్గంలో గంటకు 160 కిలోమీటర్ల వేగంతో (హైస్పీడ్) రైళ్లు దూసుకెళ్లేలా ప్లాన్ చేశారు.లెవల్ క్రాసింగ్స్ లేవు: ప్రయాణ సమయాన్ని తగ్గించడానికి మరియు భద్రత కోసం ఈ లైన్‌లో ఎలాంటి లెవల్ క్రాసింగ్‌లు (రైల్వే గేట్లు) లేకుండా డిజైన్ చేస్తున్నారు.పాండురంగాపురం నుండి ప్రారంభమవుతుంది.ముగింపు: ఒడిశాలోని మల్కన్‌గిరి వరకు కలుపబడుతుంది.పాండురంగాపురం నుంచి బయలుదేరి, గోదావరి నదిపై కొత్త వంతెన ద్వారా భద్రాచలం చేరుకుంటుంది. అక్కడ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మీదుగా ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతాలకు విస్తరిస్తుంది.

# ఏపీ నేలలో ఖనిజ బంగారం

## రాష్ట్రానికి దక్కే అసలు ఆదాయం ఎంత..?




కడప బేసిన్‌లో లిథియం, గ్యాలియం ఆనవాళ్లు బయటపడటంతో ఇప్పుడు యావత్ దేశం దృష్టి ఆంధ్రప్రదేశ్‌పైనే ఉంది. ఖనిజాల విస్తృత అన్వేషణ కోసం దాదాపు రూ.140 కోట్లతో కార్యక్రమం ప్రారంభం కానుంది. అయితే కడపలో భారీగా లిథియం, గ్యాలియం నిల్వలు ఉన్నాయని ఇప్పుడే నిర్ధారించలేం. ప్రస్తుతం ఖనిజాల ఆనవాళ్లు, కొన్ని ప్రాంతాల్లో వాటి సాంద్రత మాత్రమే గుర్తించారు. వాస్తవ నిల్వలు ఎంత, ఎంత లోతులో ఉన్నాయి, వాణిజ్యపరంగా ఎంతవరకు వెలికితీయగలమన్నది పూర్తి స్థాయి అన్వేషణ తర్వాతే క్లారిటీ వస్తుంది. మన నేలలో బంగారం ఉంటే మనకు లాభం వస్తుంది. భూమి విలువ పెరుగుతుంది. రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని అనుకుంటాం. కానీ నేలలో ఉన్న ప్రతి ఖనిజం విషయంలో లెక్క అంత సులభంగా ఉండదు. ఖనిజాన్ని ఎవరు తవ్వుతారు, ఎవరు అమ్ముతారు, ప్రభుత్వానికి ఎంత వస్తుంది, స్థానికులకు ఏం దక్కుతుంది అన్నదే అసలు విషయం. తాజాగా కడప బేసిన్‌లో లిథియం, గ్యాలియం ఆనవాళ్లు బయటపడటంతో ఆంధ్రప్రదేశ్‌పై దేశవ్యాప్తంగా ఆసక్తి పెరిగింది. ఈ ఖనిజాల కోసం విస్తృతంగా అన్వేషణ చేపట్టేందుకు దాదాపు రూ.140 కోట్లతో కార్యక్రమం మొదలుకానుంది. అయితే ఇప్పుడే కడపలో ఇన్ని లక్షల టన్నుల లిథియం, ఇంత గ్యాలియం ఉందని చెప్పే పరిస్థితి లేదు. ప్రస్తుతం ఖనిజం ఉందనే ఆనవాళ్లు, కొన్ని ప్రాంతాల్లో దాని సాంద్రత మాత్రమే గుర్తించారు. ఎంత పరిమాణంలో ఉంది, ఎంత లోతులో ఉంది, ఎంతవరకు తవ్వి బయటకు తీయగలం అన్నది పూర్తి స్థాయి అన్వేషణ తర్వాతే తెలుస్తుంది.

### లిథియం అంటే బ్యాటరీకి ప్రాణం

లిథియం పేరు మనకు పెద్దగా తెలియకపోయినా.. మన చేతిలోని మొబైల్ ఫోన్ నుంచి రోడ్డుపై పరుగులు తీస్తున్న ఎలక్ట్రిక్ కార్ల వరకు దీని అవసరం ఉంది. ముఖ్యంగా బ్యాటరీల తయారీలో లిథియం కీలకం. ఎలక్ట్రిక్ వాహనాలు పెరగాలన్నా, సౌర విద్యుత్, గాలి విద్యుత్‌ను పెద్ద ఎత్తున నిల్వ చేసుకోవాలన్నా బ్యాటరీలు అవసరం. ఆ బ్యాటరీలకు లిథియం ముఖ్యమైన ముడి పదార్థం. కడప బేసిన్‌లోని కొన్ని ప్రాంతాల్లో లిథియం సాంద్రత 1,000 పీపీఎం వరకు ఉందని ప్రాథమిక అధ్యయనాల్లో గుర్తించారు. పీపీఎం అంటే పది లక్షల భాగాల్లో ఎంత భాగం ఉందన్న లెక్క. 1,000 పీపీఎం అంటే ఒక కిలో రాతిలో సుమారు ఒక గ్రాము లిథియం ఉందని చెబుతారు. అయితే ఈ లెక్కను మొత్తం కడప ప్రాంతానికి వర్తింపజేయలేం. ఖనిజం ఎంత విస్తీర్ణంలో ఉంది, ఎంత మందం ఉంది, ఎంత శాతం వెలికితీయగలం అన్నది ఇంకా తేలాల్సి ఉంది.

### గ్యాలియం.. భవిష్యత్తు చిప్‌లకు కీలకం

గ్యాలియం పేరు మనకు అంతగా తెలియదు. కానీ ఆధునిక టెక్నాలజీలో దీని ప్రాధాన్యం ఎక్కువ. గ్యాలియం ఆధారిత పదార్థాలను సెమీకండక్టర్ల తయారీలో ఉపయోగిస్తున్నారు. 5జీ పరికరాలు, రాడార్లు, రక్షణ రంగంలోని ఎలక్ట్రానిక్ పరికరాలు, హైటెక్ పరికరాల్లో వీటి అవసరం ఉంది. కడప బేసిన్‌లో కొన్ని ప్రాంతాల్లో గ్యాలియం సాంద్రత 250 పీపీఎం వరకు ఉందని గుర్తించారు. ఇందులో మరో ఆసక్తికరమైన విషయం ఉంది. ప్రపంచ గ్యాలియం సరఫరాలో చైనాకు భారీ ఆధిపత్యం ఉంది. అందుకే దేశంలోనే గ్యాలియం వనరులను గుర్తించడం భవిష్యత్తులో భారత్‌కు వ్యూహాత్మకంగా కీలకం కావచ్చు.

### మన దేశంలో లిథియం ఎక్కడుంది

కడపతో పాటు దేశంలోని మరికొన్ని ప్రాంతాల్లో కూడా లిథియం వనరులు గుర్తించారు. జమ్మూ కశ్మీర్‌లోని రియాసి జిల్లాలో దాదాపు 5.9 మిలియన్ టన్నుల లిథియం రిసోర్స్ గుర్తించారు. అంటే సుమారు 59 లక్షల టన్నులు. కర్ణాటకలోని మండ్య ప్రాంతంలో కూడా సుమారు 1,600 టన్నుల లిథియం రిసోర్స్ గుర్తించారు. అయితే ఇక్కడ రిసోర్స్, రిజర్వ్ రెండూ ఒకటి కావు. భూమిలో ఖనిజం ఉందని గుర్తించడం ఒకటి. దాన్ని వాణిజ్యంగా తవ్వి బయటకు తీసి అమ్మగలిగే స్థాయిలో ఉండటం మరోటి. ఏపీకి కొత్త ఖనిజాలతో పాటు పాత సంపద కూడా ఉంది ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే ఎన్నో ఖనిజాలకు పెట్టింది పేరు. దేశంలోని బరైటీస్ వనరుల్లో దాదాపు 92 శాతం ఏపీ వాటానే. లైమ్‌స్టోన్, ఇనుప ఖనిజం కూడా రాష్ట్రానికి పెద్ద సంపద. 2023--24లో ఏపీలో దాదాపు 6 కోట్ల టన్నుల లైమ్‌స్టోన్ ఉత్పత్తి జరిగింది. రాష్ట్రంలో సుమారు 1,938 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజ వనరులు ఉన్నాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అంటే లిథియం, గ్యాలియం కొత్తగా వెలుగులోకి వచ్చిన సంపద అయితే.. బరైటీస్, లైమ్‌స్టోన్, ఐరన్ ఓర్ లాంటి ఖనిజాలు ఏపీకి ఎప్పటి నుంచో ఉన్న సహజ సంపద.

### ఖనిజాల నుంచి ప్రభుత్వానికి ఎంత ఆదాయం

ఇక్కడే అసలు లెక్క మొదలవుతుంది. 2023--24లో ఏపీకి ఖనిజ రంగం నుంచి దాదాపు రూ.3,392 కోట్ల ఆదాయం వచ్చింది. మేజర్ మినరల్స్ నుంచి సుమారు రూ.1,079 కోట్లు, మైనర్ మినరల్స్ నుంచి రూ.2,062 కోట్లు, ఇసుక నుంచి దాదాపు రూ.251 కోట్లు వచ్చాయి. అయితే ఖనిజాల మొత్తం అమ్మకపు విలువ అంతా ప్రభుత్వానికి రాదు. కంపెనీలు ఖనిజాన్ని తవ్వి అమ్ముతాయి. ప్రభుత్వం రాయల్టీ, ఫీజులు, ఇతర చట్టబద్ధమైన చెల్లింపుల రూపంలో ఆదాయం పొందుతుంది. అందుకే ఖనిజం మార్కెట్ విలువ, కంపెనీకి వచ్చే ఆదాయం, ప్రభుత్వానికి వచ్చే ఆదాయం.. మూడు వేర్వేరు లెక్కలు.

### కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత...

2025--26లో ఏపీ గనుల శాఖ దాదాపు రూ.3,416 కోట్ల ఆదాయం సాధించింది. 2026--27లో రూ.4,650 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకుంది. 2023--24లో వచ్చిన రూ.3,392 కోట్లతో పోలిస్తే ఈ లక్ష్యం రూ.1,258 కోట్లు ఎక్కువ. అంటే దాదాపు 37 శాతం పెరుగుదల ఉంది. ఇక లిథియం, గ్యాలియం వాణిజ్య స్థాయిలో వెలికితీసే దశకు వస్తే.. ఈ కొత్త ఖనిజాలు రాష్ట్ర ఆదాయంలో ఎంత వాటా తీసుకొస్తాయన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

### గతంలో లిథియం, గ్యాలియం తవ్వారా

కడపలో తాజాగా గుర్తించిన లిథియం, గ్యాలియంను గత ప్రభుత్వాలు తవ్వి తీసుకెళ్లారని ఆధారాలు లేవు. ఈ ఖనిజాల విషయంలో ప్రస్తుతం జరుగుతున్నది అన్వేషణ మాత్రమే. అయితే కడప ప్రాంతంలో లైమ్‌స్టోన్, బరైటీస్ వంటి ఇతర ఖనిజాల తవ్వకాలు మాత్రం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్నాయి. కాబట్టి లిథియం, గ్యాలియం విషయంలో అసలు కథ ఇప్పుడు మొదలవుతోంది. ముందుగా ఎంత ఖనిజం ఉందో లెక్క తేలాలి. ఆ తర్వాత తవ్వకం సాధ్యమా, ఎంత ఖర్చవుతుంది, ఏ కంపెనీలు రంగంలోకి వస్తాయి, ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుంది అన్నది నిర్ణయమవుతుంది.

### లాభం ఎంత..?

ఒక రైతు భూమి కింద ఖనిజం ఉందనుకుందాం. ఆ ఖనిజాన్ని ఒక కంపెనీ తవ్వుతుంది. మార్కెట్లో అమ్ముతుంది. కంపెనీకి ఆదాయం వస్తుంది. ప్రభుత్వం రాయల్టీ, పన్నులు, ఇతర చెల్లింపుల రూపంలో ఆదాయం పొందుతుంది. కానీ ఆ ఖనిజం ఉన్న భూమి రైతుదే. అతని భూమికి ఎంత విలువ కడతారు, ఎంత పరిహారం ఇస్తారు, ఆ ప్రాంతంలో ఎన్ని ఉద్యోగాలు వస్తాయి, గ్రామానికి ఏం అభివృద్ధి జరుగుతుంది అన్నదే కీలకం. ఇక ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో ఎంత భాగం స్థానిక ప్రాంత అభివృద్ధికి వెళ్తుంది అన్నదీ చూడాలి. అందుకే కడపలో లిథియం, గ్యాలియం కథ కేవలం ఖనిజాల కథ కాదు. ఇది భూమి, పరిశ్రమ, పెట్టుబడి, ప్రభుత్వ ఆదాయం, రైతుల ప్రయోజనం అన్నింటినీ కలిపిన పెద్ద కథ. నేల మనది.. సంపద మనది. ఆ సంపదతో వచ్చే లాభంలో మన వాటా ఎంత అన్నదే ఇప్పుడు తేలాల్సిన అసలు లెక్క.కొండవీటి శివనాగరాజు, డిప్యూటీ అవుట్‌పుట్ ఎడిటర్, టీవీ9.

# UPI Lite అంటే ఏమిటి? ఎలా ఉపయోగించాలి?

## రోజుకు ఎంత వరకు చెల్లించొచ్చు?




చిన్న మొత్తాల చెల్లింపులను మరింత వేగంగా, సులభంగా నిర్వహించేందుకు UPI Lite ఉపయోగపడుతుంది. అయితే లావాదేవీ పరిమితులు, అర్హత కలిగిన బ్యాంకులు వంటి వివరాలు కాలానుగుణంగా మారే అవకాశం ఉన్నందున ఉపయోగించే ముందు మీ బ్యాంక్ లేదా NPCI..

డిజిటల్ చెల్లింపుల వినియోగం గత కొన్ని సంవత్సరాల్లో భారీగా పెరిగింది. ముఖ్యంగా UPI (Unified Payments Interface) ద్వారా రోజువారీగా కోట్లాది లావాదేవీలు జరుగుతున్నాయి. అయితే వీటిలో ఎక్కువ శాతం చిన్న మొత్తాలకు సంబంధించినవే. ఇలాంటి చిన్న చెల్లింపులను మరింత సులభంగా, వేగంగా పూర్తి చేయడానికి NPCI (National Payments Corporation of India) ప్రవేశపెట్టిన సదుపాయమే UPI Lite.

UPI Lite ద్వారా చిన్న మొత్తాల చెల్లింపులను ప్రతిసారీ UPI PIN నమోదు చేయకుండానే చేయవచ్చు. దీన్ని సులభంగా చెప్పాలంటే.. మీ మొబైల్‌లో పనిచేసే చిన్న డిజిటల్ వాలెట్‌లా ఇది ఉపయోగపడుతుంది.

UPI Lite అనేది NPCI అందించిన ఒక సదుపాయం. దీనిని »On-Device Walletµ అని కూడా పిలుస్తారు. చిన్న మొత్తాల చెల్లింపులను వేగంగా చేయడం దీని ప్రధాన ఉద్దేశం. ముందుగా మీ బ్యాంక్ ఖాతా నుంచి కొంత మొత్తాన్ని యూపీఐ లైట్ వాలెట్‌లోకి జమ చేసుకోవాలి. ఆ తర్వాత ఆ మొత్తాన్ని ఉపయోగించి చిన్న చెల్లింపులు చేయవచ్చు. ముఖ్యంగా ప్రతి లావాదేవీకి UPI PIN నమోదు చేయాల్సిన అవసరం ఉండదు. UPI Lite సదుపాయం BHIM యాప్ ద్వారా అందుబాటులో ఉంటుంది.

UPI Lite ఎలా పనిచేస్తుంది?

ముందుగా మీ బ్యాంక్ ఖాతా నుంచి UPI Lite వాలెట్‌లోకి డబ్బును జమ చేసుకోవాలి. ఆ తర్వాత దుకాణాల్లో ¬ఖ= కోడ్ స్కాన్ చేయడం వంటి చిన్న చెల్లింపులను UPI Lite ద్వారా చేయవచ్చు.

అంటే.. ప్రతి చిన్న చెల్లింపు కోసం బ్యాంక్ ఖాతా నుంచి నేరుగా యూపీఐ లావాదేవీ చేయడానికి బదులుగా, ముందుగానే కొంత మొత్తాన్ని యూపీఐ లైట్‌లో ఉంచుకుని అవసరమైనప్పుడు చెల్లించవచ్చు.

UPI Lite లావాదేవీ పరిమితి ఎంత?

మీరు ఇచ్చిన వివరాల ప్రకారం:

ఒక్క UPI Lite లావాదేవీకి గరిష్ఠ పరిమితి రూ.200.

రూ.200 కంటే తక్కువ మొత్తాల లావాదేవీలకు UPI PIN అవసరం లేదు.

UPI Lite వాలెట్‌లో గరిష్ఠంగా రూ.2,000 వరకు బ్యాలెన్స్ ఉంచుకోవచ్చు.

యూపీఐ లైట్ ద్వారా డబ్బులు పంపవచ్చా? స్వీకరించవచ్చా?

UPI Liteలో ప్రధానంగా డెబిట్ లావాదేవీలు, అంటే డబ్బు పంపే సదుపాయం ఉంటుంది. ఖూ× ాఘ్వకు వచ్చే రీఫండ్లు లేదా క్రెడిట్ మొత్తాలు నేరుగా లింక్ చేసిన బ్యాంక్ ఖాతాలోకి జమ అవుతాయి.

UPI Lite ఆఫ్‌లైన్‌లో పనిచేస్తుందా?

UPI Lite ప్రత్యేకతల్లో ఇది కూడా ఒకటి. చిన్న మొత్తాల డెబిట్ చెల్లింపులను ఆఫ్‌లైన్‌లో చేయడానికి ఇది అనుమతిస్తుంది. అయితే బ్యాంక్ ఖాతాలోకి క్రెడిట్ అయ్యే లావాదేవీలకు ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం.

దీనిని ఎవరు ఉపయోగించవచ్చు?

BHIM యాప్ ద్వారా కింది బ్యాంకుల ఖాతాదారులకు UPI Lite సదుపాయం అందుబాటులో ఉంది.

State Bank of India
HDFC Bank
Canara Bank
Kotak Mahindra Bank
Indian Bank
Punjab National Bank
Utkarsh Small Finance Bank

గమనిక: UPI Lite మద్దతు ఇచ్చే బ్యాంకుల జాబితా కాలానుగుణంగా మారవచ్చు.

BHIM యాప్‌లో UPI Liteను ఎలా ప్రారంభించాలి?

UPI Liteను ప్రారంభించడానికి సాధారణంగా ఈ విధానాన్ని అనుసరించాలి:

మీ మొబైల్‌లో BHIM యాప్‌ను ఇన్‌స్టాల్ చేయండి.
మీ వివరాలతో యాప్‌లో లాగిన్ అవ్వండి.
మీ బ్యాంక్ ఖాతాను UPIకి లింక్ చేయండి.
యాప్‌లోUPI Liteఆప్షన్‌ను గుర్తించండి.
UPI Lite చీశీషపై క్లిక్ చేయండి.
UPI Lite వాలెట్‌లోకి బదిలీ చేయాలనుకుంటున్న మొత్తాన్ని నమోదు చేయండి.
మీ UPI Liteను నమోదు చేసి మొత్తాన్ని బదిలీ చేయండి.
డబ్బు బదిలీ అయిన తర్వాతUPI Lite వాలెట్ యాక్టివేట్ అవుతుంది.

UPI Lite ద్వారా డబ్బులు ఎలా పంపాలి?

UPI Lite యాక్టివేట్ చేసిన తర్వాత చిన్న మొత్తాల చెల్లింపులు సులభంగా చేయవచ్చు.

BHIM యాప్‌ను ఓపెన్ చేయండి.
అవసరమైన ధృవీకరణను పూర్తి చేయండి.
చెల్లింపు చేయాల్సిన వ్యక్తి లేదా వ్యాపారి QR కోడ్‌ను స్కాన్ చేయండి.
చెల్లించాల్సిన మొత్తాన్ని నమోదు చేయండి.
అవసరమైతే రిమార్క్ లేదా కామెంట్ జోడించండి.
Confirm™పై క్లిక్ చేయండి.
చెల్లింపు విజయవంతమైతే లావాదేవీ వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి.

### UPI Liteను ఉపయోగించే ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి:

ఒకేసారి బహుళ బ్యాంక్ ఖాతాలకు UPI Liteను యాక్టివేట్ చేయడం సాధ్యం కాదు.

మీ UPI IDకి లింక్ చేసిన అన్ని బ్యాంక్ ఖాతాలు UPI Liteకు అర్హత కలిగి ఉండకపోవచ్చు.

UPI Liteలో ఉంచిన బ్యాలెన్స్‌పై ఎలాంటి వడ్డీ లభించదు.

లింక్ చేసిన బ్యాంక్ ఖాతా నుంచి UPI Lite వాలెట్‌కు అదనపు మొత్తాన్ని టాప్-అప్ చేసుకోవచ్చు.

UPI Liteను డిసేబుల్ చేసినప్పుడు మిగిలిన బ్యాలెన్స్ బ్యాంక్ ఖాతాలోకి తిరిగి బదిలీ అవుతుంది.

UPI Lite ద్వారా చేసే అర్హత కలిగిన చిన్న లావాదేవీలకు UPI PIN అవసరం ఉండదు.

UPI Liteను యాక్టివేట్ చేయడం, డిసేబుల్ చేయడం, టాప్-అప్ వంటి సమస్యలు ఎదురైతే సంబంధిత బ్యాంకును సంప్రదించాలి.

చిన్న చెల్లింపులకు UPI Lite ఎందుకు ఉపయోగకరం?

రోజువారీ జీవితంలో టీ, కాఫీ, టిఫిన్, చిన్న కిరాణా వస్తువులు లేదా ఇతర చిన్న మొత్తాల చెల్లింపులు తరచూ చేయాల్సి వస్తుంది. ఇలాంటి సందర్భాల్లో ప్రతి లావాదేవీకి నమోదు చేయాల్సిన అవసరం లేకపోవడం UPI Liteను సౌకర్యవంతంగా మారుస్తుంది. అంతేకాకుండా చిన్న మొత్తాల కోసం ప్రత్యేకంగా రూపొందించినందున తరచూ చేసే తక్కువ విలువైన డిజిటల్ చెల్లింపులకు ఇది ఉపయోగపడుతుంది. మొత్తంగా చెప్పాలంటే, చిన్న మొత్తాల చెల్లింపులను మరింత వేగంగా, సులభంగా నిర్వహించేందుకు UPI Lite ఉపయోగపడుతుంది. అయితే లావాదేవీ పరిమితులు, అర్హత కలిగిన బ్యాంకులు వంటి వివరాలు కాలానుగుణంగా మారే అవకాశం ఉన్నందున ఉపయోగించే ముందు మీ బ్యాంక్ లేదా NPCI అందించే తాజా సమాచారాన్ని పరిశీలించడం మంచిది.

# పెయింటర్స్‌తో పనిలేదు ఈ చిన్న మిషన్‌తో

## ఇంటికి మీరే ఎంచక్కా పెయింట్ వేసుకోవచ్చు!



ఇంటికి పెయింటింగ్ చేయించాలంటే కూలీల ఖర్చుతో బడ్జెట్ పెరుగుతుంది. అయితే తక్కువ ధరలో లభించే ఎలక్ట్రిక్ పెయింట్ స్ప్రేయర్లతో ఇంటి గోడలకు మీరే రంగులు వేయవచ్చు. రూ.1,500 నుంచి రూ.2,500 మధ్య లభించే పోర్టబుల్ స్ప్రేయర్లు, తక్కువ సమయంలో సమానమైన ఫినిషింగ్‌తో పెయింటింగ్ పూర్తి చేయడంలో సహాయపడతాయి. ఇంటికి కొత్త రంగులు వేయడం అంటే అందాన్ని పెంచడంతో పాటు ఖర్చుతో కూడుకున్న పని. ముఖ్యంగా కూలీల ఖర్చు, పెయింటింగ్‌కు పట్టే సమయం చాలామందికి భారంగా మారుతోంది. అయితే ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న కొన్ని పోర్టబుల్ ఎలక్ట్రిక్ పెయింట్ స్ప్రేయర్లతో ఇంటి గోడలకు మీరే సులభంగా రంగులు వేసుకోవచ్చు. తక్కువ సమయంలో పెయింటింగ్ పూర్తి చేయడానికి ఇవి ఉపయోగపడతాయి.

### పెయింటింగ్ ఖర్చు తగ్గించే యంత్రాలు

ఇంటి బయటి గోడలకు ఒకసారి పెయింట్ వేస్తే సాధారణంగా కొన్ని సంవత్సరాల వరకు మళ్లీ అవసరం ఉండకపోవచ్చు. అయితే ఇంటి లోపలి గోడలకు నిర్వహణ కోసం తరచుగా పెయింటింగ్ చేయాల్సి రావచ్చు. దీంతో ప్రతి సారి కూలీలను పిలిపించడం వల్ల అదనపు ఖర్చు అవుతుంది. ఈ సమస్యకు పెయింట్ స్ప్రేయర్లు ఒక ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతున్నాయి. ఈ యంత్రాల్లో చిన్న ఎలక్ట్రిక్ మోటార్ ఉంటుంది. ఇంటి విద్యుత్ కనెక్షన్‌కు అనుసంధానించి పనిచేయించవచ్చు. పెయింట్‌ను స్ప్రే రూపంలో గోడపైకి పంపడం వల్ల బ్రష్ లేదా రోలర్‌తో పోలిస్తే పెద్ద ప్రాంతాలను వేగంగా కవర్ చేయడానికి వీలవుతుంది.

### రూ.1,500 నుంచి పెయింట్ స్ప్రేయర్లు

గృహ అవసరాలు, చిన్న తరహా పెయింటింగ్ పనులకు ఉపయోగించే పోర్టబుల్ పెయింట్ స్ప్రేయర్లు సాధారణంగా రూ.1,500 నుంచి రూ.2,500 వరకు లభిస్తున్నాయి. అయితే సామర్థ్యం, మోటార్ పవర్, టెక్నాలజీ, బ్రాండ్‌ను బట్టి ధర మారుతుంది. అధిక సామర్థ్యం కలిగిన మోడళ్ల ధర రూ.1 లక్ష లేదా అంతకంటే ఎక్కువగా కూడా ఉండవచ్చు.

### ట్రూకేర్ 550ఔ పెయింట్ స్ప్రేయర్

ట్రూకేర్ 550ఔ పెయింట్ స్ప్రేయర్ ధర సుమారు రూ.2,000గా ఉంటుంది. 550 వాట్ల మోటార్‌తో పనిచేసే ఈ యంత్రాన్ని ఇండోర్, అవుట్‌డోర్ పెయింటింగ్ పనులకు ఉపయోగించవచ్చు. సుమారు 800 ఎంఎల్ కంటైనర్‌తో లభించే ఈ స్ప్రేయర్ ద్వారా వాల్ పెయింట్, ప్రైమర్ వంటి వాటిని గోడలపై స్ప్రే చేయవచ్చు.

### 650ఔ పెయింట్ జూమ్ స్ప్రేయర్

650 వాట్ల పెయింట్ జూమ్ పోర్టబుల్ పెయింట్ స్ప్రేయర్ మరో తక్కువ ధర ఎంపిక. దీని ధర సుమారు రూ.1,650 నుంచి రూ.2,000 మధ్య ఉంటుంది. మోటార్‌తో పాటు షోల్డర్ బెల్ట్ ఉండటం వల్ల ఎక్కువ సమయం ఉపయోగించినా సులభంగా తీసుకెళ్లవచ్చు. ఇందులో ఎుూా అంటే హై వాల్యూమ్ లో ప్రెజర్ టెక్నాలజీ ఉండటంతో పెయింట్ వృథాను తగ్గిస్తూ సమానమైన ఫినిషింగ్ ఇవ్వడానికి సహాయపడుతుంది.

### ఎలక్ట్రిక్ పెయింట్ స్ప్రే గన్

మూడో ఎంపికగా 450 నుంచి 600 వాట్ల ఎలక్ట్రిక్ పెయింట్ స్ప్రే గన్స్ అందుబాటులో ఉన్నాయి. వీటి ధర సుమారు రూ.1,500 నుంచి రూ.1,800 వరకు ఉంటుంది. ఇవి తేలికగా ఉండటంతో చేతితో పట్టుకుని ఉపయోగించవచ్చు. వివిధ నాజిల్‌లు, సర్దుబాటు చేసుకునే స్ప్రే ప్యాటర్న్‌లు ఉండటం వల్ల మూలలు, చదునైన గోడలు వంటి ప్రాంతాల్లో పెయింట్ వేయడం సులభమవుతుంది.

### కొనుగోలు ముందు ఇవి గమనించండి

పెయింట్ స్ప్రేయర్ కొనుగోలు చేసే ముందు మోటార్ పవర్, కంటైనర్ సామర్థ్యం, నాజిల్‌లు, స్ప్రే ప్యాటర్న్‌లు, పెయింట్‌కు అనుకూలత, శుభ్రం చేయడం ఎంత సులభమో పరిశీలించాలి. అలాగే తయారీదారు సూచించిన విధంగా పెయింట్‌ను పలుచగా చేయాల్సి ఉంటే అదే నిష్పత్తిని పాటించాలి. స్ప్రే చేసేటప్పుడు మాస్క్, కళ్ల రక్షణ పరికరాలు ఉపయోగించడం, గదిలో సరైన వెంటిలేషన్ ఉండేలా చూసుకోవడం కూడా ముఖ్యం.

# ఎస్‌బీఐ ఖాతాదారులకు షాక్ ఇక ఛార్జీల మోత అక్టోబర్ 1 నుంచి అమలు!




కార్డు లేకుండా నగదు ఉపసంహరణల విషయంలో ఎస్‌బీఐ తన వైఖరిని కూడా స్పష్టం చేసింది. ఈ మార్పు వల్ల కార్డు ఉపయోగించకుండా ఏటీఎంల నుంచి డబ్బు విత్‌డ్రా చేసుకునే సౌలభ్యంపై ఎలాంటి ప్రభావం ఉండదు. ఎస్‌బిఐ ఏటీఎంలలో .. శాలరీ ప్యాకేజీ ఖాతాదారుల కోసం ఇతర బ్యాంకుల ఏటిఎంల నుండి చేసే ఉచిత లావాదేవీల పరిమితిని ఐదుకు తగ్గిస్తున్నట్లు ఎస్‌బిఐ ప్రకటించింది. ప్రస్తుతం నెలకు 10 లావాదేవీలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ఇందులో నగదు ఉపసంహరణలు, బ్యాలెన్స్ తనిఖీలు, మినీ-స్టేట్‌మెంట్‌ల వంటి సేవలు ఉంటాయి. ఉచిత పరిమితిని చేరుకున్న తర్వాత నగదు ఉపసంహరణలపై రూ.23 ఛార్జీ విధించనుంది. ఆర్థికేతర లావాదేవీలపై అదనపు జీఎస్‌టీ వర్తిస్తుంది. ఈ మార్పు ఏ ఖాతాదారులకు వర్తిస్తుందో, ఇది మీ ఆర్థిక వ్యవహారాలపై ఎలా ప్రభావం చూపుతుందో తెలుసుకుందాం. మీకు ఎస్‌బీఐలో ఖాతా ఉండి, ఇతర బ్యాంకుల ఏటిఎమ్‌ల నుండి తరచుగా డబ్బు విత్‌డ్రా చేస్తుంటే, అక్టోబర్ 1వ తేదీ నుండి మీరు కొంచెం ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి. ప్రస్తుతం నెలకు 10 లావాదేవీలు అదనపు ఛార్జీలు లేకుండా అందుబాటులో ఉండేవి. అయితే, అక్టోబర్ నుండి ఈ సేవ సగానికి తగ్గిపోనుంది. శాలరీ ప్యాకేజీ ఖాతాలు ఉన్నవారికి ఇతర బ్యాంకుల ఏటిఎమ్‌ల నుండి చేసే ఉచిత లావాదేవీల పరిమితిని తగ్గించాలని ఎస్‌బిఐ నిర్ణయించింది. కొత్త విధానం ప్రకారం, ప్రతి నెలా ఇతర బ్యాంకుల ఏటీఎంల నుండి చేసే ఐదు లావాదేవీలు మాత్రమే ఉచితంగా ఉంటాయి. ఇందులో కేవలం నగదు ఉపసంహరణలు మాత్రమే ఉండవు. ఏటీఎంలో మీ బ్యాలెన్స్ తనిఖీ చేసుకోవడం, మినీ స్టేట్‌మెంట్ పొందడం కూడా ఈ పరిమితిలోకే వస్తాయి. దీని అర్థం ఇతర బ్యాంకు ఏటీఎంను తరచుగా ఉపయోగించడం వల్ల మీ నెలవారీ ఉచిత పరిమితి త్వరగా అయిపోవచ్చు.

### ఇప్పుడు 10కి బదులుగా కేవలం 5 ఉచిత లావాదేవీలు మాత్రమే:

SBI కొత్త నిబంధన అక్టోబర్ 1, 2026 నుండి అమల్లోకి వస్తుంది. దీని తర్వాత శాలరీ ప్యాకేజీ ఖాతాలు ఉన్న కస్టమర్లు ఇతర బ్యాంకుల ాూవీలు, ాణఔవీల నుండి నెలకు కేవలం ఐదు ఉచిత లావాదేవీలు మాత్రమే చేసుకోగలరు. ఈ ఐదు లావాదేవీలలో నగదు ఉపసంహరణలతో పాటు ఇతర ఏటీఎం సేవలు కూడా ఉంటాయి. ఉదాహరణకు మీరు రెండుసార్లు నగదు విత్‌డ్రా చేసి, రెండుసార్లు మీ బ్యాలెన్స్ తనిఖీ చేసుకుంటే, నాలుగు లావాదేవీలు పూర్తయినట్లుగా పరిగణిస్తారు. మీరు మినీ స్టేట్‌మెంట్‌ను యాక్సెస్ చేసినప్పటికీ, ఉచిత పరిమితి నుండి ఒక లావాదేవీ తగ్గుతుంది.

### ఉచిత పరిమితి ముగిస్తే, మీరు రుసుము చెల్లించవలసి ఉంటుంది:

నెలకు ఐదు ఉచిత లావాదేవీల పరిమితిని దాటిన తర్వాత ఇతర బ్యాంకుల ఏటీఎంల నుండి నగదు విత్‌డ్రా చేయడానికి రుసుము విధిస్తారు. నగదు విత్‌డ్రాలపై ప్రతి లావాదేవీకి రూ.23 చొప్పున, జీఎస్‌టీతో కలిపి ఛార్జీ ఉంటుంది. బ్యాలెన్స్ చెక్‌లు లేదా మినీ-స్టేట్‌మెంట్‌ల వంటి ఆర్థికేతర సేవలపై ప్రతి లావాదేవీకి రూ.11 చొప్పున, జీఎస్‌టీతో కలిపి ఛార్జీ విధిస్తారు. అంటే, అదనపు లావాదేవీలకు బ్యాంకు ఛార్జీలను పెంచలేదని అర్థం. ఉచిత లావాదేవీల సంఖ్యలో మాత్రమే మార్పు చేసింది బ్యాంకు.

### ఎస్‌బిఐ కస్టమర్లందరిపై ప్రభావం పడదు:

ఈ మార్పు గురించి ఒక ముఖ్యమైన విషయాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. ఈ నిబంధన అన్ని ఎస్‌బిఐ ఖాతాలకు వర్తించదు. ఇది కేవలం శాలరీ ప్యాకేజీ ఖాతాలు ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుంది. మీకు ఎస్‌బిఐలో సాధారణ పొదుపు ఖాతా లేదా మరేదైనా ఖాతా ఉన్నట్లయితే ఈ మార్పు మిమ్మల్ని నేరుగా ప్రభావితం చేయదు. అటువంటి ఖాతాలకు ఉచిత ఏటీఎం లావాదేవీలు, సేవా రుసుములకు సంబంధించిన ప్రస్తుత నిబంధనలు అమలులో ఉంటాయి. మీరు ఎస్‌బిఐ ఏటిఎం లేదా ఏడిడబ్ల్యుఎం ఉపయోగిస్తుంటే ఈ మార్పు వల్ల మీకు ఎలాంటి ఆందోళన ఉండదు. ఎస్‌బిఐ సొంత ఏటిఎంలలో జీతం ఖాతాలు ఉన్నవారికి ప్రస్తుత నిబంధనలలో ఎలాంటి మార్పులు లేవు.

### కార్డు లేకుండా నగదు ఉపసంహరణ ఉచితం:

కార్డు లేకుండా నగదు ఉపసంహరణల విషయంలో ఎస్‌బీఐ తన వైఖరిని కూడా స్పష్టం చేసింది.

# పాత తరం హీరోయిన్లను మరిపించిన త్రిష!



దశాబ్దం పాటు స్టార్‌డమ్‌ను కాపాడుకోవడమే గొప్ప విషయంగా భావించే ఈ రోజుల్లో ఏకంగా 27 ఏళ్లుగా చిత్ర పరిశ్రమలో అగ్ర స్థానంలో కొనసాగడం అద్భుతం. దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో సీనియర్ నటి త్రిష కృష్ణన్ సాధించిన ఈ ఘనత పాత కాలపు మహానటీమణుల సుదీర్ఘ ప్రస్థానాన్ని గుర్తుచేస్తోంది. నాటి తరం కథానాయికలు దశాబ్దాల పాటు వెండితెరను ఎలాగైతే ఏలారో? త్రిష సైతం అదే రీతిలో నటనతో? చరిష్మాతో నేటికీ ప్రేక్షకులను అలరిస్తూనే ఉంది. సాధారణంగా గ్లామర్ ప్రపంచంలో కొత్త తరం నటీమణుల రాకతో పాతవారు వెనకబడిపోవడం సహజం. కానీ త్రిష విషయంలో ఈ సమీకరణాలు మారిపోయాయి. 1999వ సంవత్సరం ప్రారంభంలో కెరీర్ ప్రారంభించిన అమ్మడు నాటి స్టార్ హీరోల నుండి నేటి తరం యంగ్ హీరోల వరకు అందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకుంటూ దూసుకుపోతోంది. కాలం మారుతున్నా? ప్రేక్షకుల అభిరుచులు మారుతున్నా? త్రిష క్రేజ్ ఏమాత్రం తగ్గకపోవడం వృత్తిపై ఉన్న అంకితభావాన్ని స్పష్టం చేస్తోంది. త్రిష సమకాలీనులైన నయనతార, అనుష్క శెట్టి వంటి అగ్ర నటీమణులు కూడా పరిశ్రమలో దాదాపు 20 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. వారు కూడా సౌత్ సినిమాపై తమదైన ముద్ర వేసినా.. అనుష్క సినిమాల సంఖ్య తగ్గింది. నయనతార కూడా సెలక్టివ్ గానే వెళ్తోంది. వీరితో పోలిస్తే త్రిష 27 ఏళ్ల కెరీర్ పూర్తి చేసుకున్నా? ఇప్పటికీ కమర్షియల్, పాన్-ఇండియా , భారీ బడ్జెట్ చిత్రాలలో బిజీగా అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో త్రిష తనను తాను నిరంతరం కొత్తగా ఆవిష్కరించుకుంటూ వచ్చింది. కెరీర్ ప్రారంభంలో గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా -వర్షం-, -నువ్వొస్తానంటే నేనొద్దంటానా- వంటి చిత్రాలతో నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంది. తదుపరి కాలంలో -96- , -పొన్నియిన్ సెల్వన్- వంటి చిత్రాలు కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాయి. పాత్ర ఏదైనా ? అందులో లీనమైపోయే నైపుణ్యమే మూడు తరాల ప్రేక్షకులను ఆమెకు అభిమానులుగా మార్చింది. సావిత్రి, జమున, జయప్రద, శ్రీదేవి వంటి నటీమణులు మాత్రమే రెండు, మూడు దశాబ్దాల పాటు చిత్ర పరిశ్రమలో తిరుగులేని నాయికలుగా వెలిగారు. ఆ తర్వాత కాలంలో కథానాయికల ప్రాధాన్యత.. కెరీర్ స్పాన్ తగ్గుతూ వచ్చిన తరుణంలో త్రిష మళ్లీ ఆ పాత తరం సెంటిమెంట్‌ను, సుదీర్ఘ వైభవాన్ని పునరావృతం చేస్తుంది. నేటి గ్లామర్ ప్రపంచంలో ఒక నటి ఇంత కాలం పాటు టాప్ లీగ్‌లో కొనసాగడం అనేది అదృష్టం వల్ల సాధ్యం కాదు. అందుకు ఎనలేని కృషి, పట్టుదల ఎంతో అవసరం. ప్రస్తుతం త్రిష చేతిలో ఉన్న ప్రాజెక్ట్‌లను చూస్తే? జోరు ఇప్పట్లో తగ్గేలా కనిపించడం లేదు. అగ్ర దర్శకులు, పెద్ద నిర్మాణ సంస్థలు ఇప్పటికీ త్రిష డేట్స్ కోసం వేచి చూస్తుండటం విశేషం.

# ఈ పులులు పైలమేనా!?

**సేవ్ ద టైగర్స్-3**

**జియో హాట్‌స్టార్: స్ట్రీమింగ్ అవుతున్నది**



తారాగణం: ప్రియదర్శి, అభినవ్ గోమఠం, చైతన్యకృష్ణ, వెన్నెల కిషోర్, సీరత్ కపూర్, జోర్దార్ సుజాత, పావని గంగిరెడ్డి తదితరులు దర్శకత్వం: శ్రీరామ్

కుటుంబ కథలు అనగానే.. కష్టాలు, కన్నీళ్లే కళ్లముందు కదలాడుతాయి. అయితే, వెండితెరపై కామెడీని పండించిన ఫ్యామిలీ స్టోరీలూ ఉన్నాయి. భార్యాభర్తల మధ్య జరిగే చిన్నచిన్న గొడవల్ని సరదాగా చూపించాయి. ప్రేక్షకుల మోముపై నవ్వులు పూయించడంతోపాటు ఫ్యామిలీలో సర్దుకుపోవడాలు, కుటుంబ విలువలనూ నేర్పించాయి. ఇలాంటి కుటుంబ నేపథ్యంలో వచ్చిన తెలుగు వెబ్‌సిరీస్.. సేవ్ ద టైగర్స్. ఇప్పటికే వచ్చిన రెండు సీజన్లూ ప్రేక్షకులను బాగానే అలరించాయి. ఇటీవలే జియో హాట్‌స్టార్ వేదికగా.. మూడో సీజన్ కూడా విడుదలైంది. రికార్డ్ స్ట్రీమింగ్‌తో దూసుకెళ్తున్నది. కథలోకి వెళ్తే.. మొదటి సీజన్‌లో మొదలైన గంటా రవి, విక్రమ్, రాహుల్ స్నేహంతోపాటు.. వారి జీవితాల్లో అశాంతి, అసహనం కొనసాగుతూనే ఉంటుంది. ఎమ్మెల్యే కావాలనే ఆశతో ఎన్నికల్లో పోటీచేసి, ఆస్తులన్నీ పోగొట్టుకుంటాడు గంటా రవి (ప్రియదర్శి). భార్య హైమా (జోర్దార్ సుజాత) పోరు పడలేక బస్తీ నుంచి గేటెడ్ కమ్యూనిటీకి మారుతాడు. ఇక విక్రమ్ (చైతన్య కృష్ణ)కు విడాకులు ఇచ్చేందుకు సిద్ధమవుతుంది భార్య రేఖ (దేవయాని). ఈ కేసు వల్ల అతని ఉద్యోగం పోవడంతోపాటు స్టార్టప్ కంపెనీ కూడా మూతపడుతుంది. మరోవైపు రాహుల్ (అభినవ్ గోమఠం).. భార్య మాధురి (పావని గంగిరెడ్డి) కోరిక మేరకు రైటింగ్ ఆపేసి, బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరుతాడు. అయితే, నోటి దురుసు వల్ల కొద్ది రోజుల్లోనే ఉద్యోగాన్ని కోల్పోయి, హైదరాబాద్ వచ్చేస్తాడు. తమ కష్టాలు చెప్పుకోవడానికి ముగ్గురూ ఓరోజు బార్‌కు చేరుకుంటారు. మద్యం మత్తులో మరో ముగ్గురిని కిడ్నాప్ చేస్తారు. అయితే, ఆ కిడ్నాప్ అయినవాళ్లు కూడా వీళ్ల పోలికలతోనే ఉంటారు. అసలు.. వాళ్లెవరు? ఈ ముగ్గురితో.. ఆ ముగ్గురికి వచ్చిన సమస్యలు ఏంటి? ఇందులో ఇంద్రుడు (వెన్నెల కిషోర్) పాత్ర ఏమిటి? అసలు హీరోయిన్ హంసలేఖతో గంటా రవికి ఉన్న గొడవలు ఏమిటి? గేటెడ్ కమ్యూనిటీకి వెళ్దామని పోరు పెట్టిన హైమా.. అక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నది? విక్రమ్-దేవయాని విడాకులకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? రాహుల్‌పై వంద మంది అమ్మాయిలు ఎందుకు కేసులు పెట్టారు? రాహుల్ భార్య మాధురీ.. అబార్షన్ చేయించుకోవాలని ఎందుకు నిర్ణయించుకున్నది? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానమే..'సేవ్ ద టైగర్స్-3' కథ.



# ఫాంటసీ ఉ మిస్టరీ స్టోరీస్ బూమ్.. కొత్త జనరేషన్‌కు ఎందుకు ఇంత ఆకర్షణ?

ఈ మధ్య కాలంలో సినిమా ఇండస్ట్రీలో ఒక సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. లవ్, యాక్షన్ సినిమాల కంటే ఎక్కువగా ప్రేక్షకులు 'ఫాంటసీ, మిస్టరీ, మైథాలజీ' కథల వైపు బాగా ఆకర్షితులవుతున్నారు. తాజాగా అభిషేక్ నామా డైరెక్షన్‌లో విరాట్ కర్ణ హీరోగా వస్తున్న 'నాగబంధం' అనే విజువల్ అడ్వెంచర్ సినిమాకు రిలీజ్ ముందే వస్తున్న క్రేజ్ దీనికి ఒక బెస్ట్ ఎగ్జాంపుల్. అసలు ఈ ఆధునిక డిజిటల్ యుగంలో కొత్త జనరేషన్ మన రూట్స్ వైపు ఎందుకు ప్రయాణిస్తోంది? ఈ జోనర్ కథల బూమ్‌కి గల అసలు కారణాలు ఏంటో చూద్దాం.. ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీగా 'నాగబంధం' నిలిచింది. ఇక టీజర్, ట్రైలర్ మరియు సాంగ్స్‌తో ఈ సినిమా సృష్టించిన హడావుడి అంతా ఇంతా కాదు. జూలై 3న విడుదల కాబోతున్న ఈ చిత్రం రిలీజ్ కాకముందే భారీ థియేట్రికల్, నాన్ థియేట్రికల్ బిజినెస్ నమోదు చేసింది. నైజాంలో దిల్ రాజు, సీడెడ్‌లో శ్రీ గురు రాఘవేంద్ర, అలాగే ఓవర్సీస్ అండ్ నార్త్ ఇండియాలో జీ స్టూడియోస్ వంటి టాప్ డిస్ట్రిబ్యూటర్లు భారీ రేట్లకు ఈ సినిమా హక్కులను సొంతం చేసుకోవడం ఈ జోనర్‌కు ఉన్న క్రేజ్‌ను చెప్తోంది. ఈ డిజిటల్ యుగంలో యువత రోజూవారీ రొటీన్ లైఫ్, స్ట్రెస్ నుంచి కాసేపు బయటపడటానికి ఇష్టపడుతోంది. ఫాంటసీ, మిస్టరీ కథలు ప్రేక్షకులను ఒక కొత్త లోకంలోకి తీసుకెళ్తాయి. లార్జర్ దాన్ లైఫ్ విజువల్స్, వింత శక్తులు, నిధి అన్వేషణ వంటి కాన్సెప్ట్‌లు థియేటర్లలో ప్రేక్షకులకు ఒక సరికొత్త థ్రిల్‌ను అందిస్తున్నాయి. ఇక అందుకే థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ కోసం ఇలాంటి సినిమాలను చూడటానికే ప్రేక్షకులు ఎగబడుతున్నారు. కొత్త జనరేషన్ మన పురాణాలు, ఇతిహాసాల వెనుక ఉన్న సైన్స్ మరియు రహస్యాలను తెలుసుకోవడానికి చాలా కుతూహలం చూపిస్తోంది. ఇక మన ప్రాచీన సంస్కృతిలో దాగున్న గుప్తనిధులు, శపించబడిన దేవాలయాలు, నాగలోకం వంటి మిస్టరీ అంశాలకు నేటి సాంకేతికత జోడించి వెండితెరపై చూపిస్తుంటే యువత బాగా కనెక్ట్ అవుతోంది. ఫాంటసీ, మైథాలజీ కథలకు భాషతో సంబంధం ఉండదు. 'నాగబంధం' సినిమాను కూడా కేవలం తెలుగులోనే కాకుండా కన్నడ,తమిళం, కేరళ ఇలా సౌత్ మొత్తం మరియు నార్త్ ఇండియాలో భారీగా రిలీజ్ చేస్తున్నారు. ఇక కథలో ఉండే యూనివర్సల్ పాయింట్ వల్ల ఈ జోనర్ సినిమాలు దేశవ్యాప్తంగా అందరికీ సులువుగా కనెక్ట్ అయిపోయి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నాయి. రొటీన్ ఫార్ములా కథల కంటే భిన్నంగా, మన మూలాలను వెతుక్కుంటూ వెళ్లే ఫాంటసీ సినిమాలకు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారు. ఇక జూలై 3న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'నాగబంధం' కూడా అదే మ్యాజిక్‌ను రిపీట్ చేసి, కొత్త జనరేషన్‌కు మరింత ఫాంటసీ కిక్ ఇస్తుందని ఆశిద్దాం..

# జోరు పెంచిన నవీన్ పోలిశెట్టి

## ఏకంగా కోలీవుడ్ డైరెక్టర్ తో కొత్త మూవీ!

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోగా గుర్తింపు తెచ్చుకున్న నవీన్ పోలిశెట్టి.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో జోరు పెంచారు. ముఖ్యంగా అటు స్టార్ డైరెక్టర్లతో అవకాశాలు కుదుర్చుకుంటూనే.. ఇటు కొత్త నిర్మాణ సంస్థలతో సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ బిజీగా మారిపోయారు. ఇక రెండు రోజుల క్రితమే టాలీవుడ్ బడా దర్శకులు , నిర్మాతలతో కలసి గెట్ టుగెదర్ లో సందడి చేసిన ఈయన తాజాగా పక్క ఇండస్ట్రీపై దృష్టి మరల్చడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అసలు విషయంలోకి వెళ్తే .. ఇటీవల మైత్రి మూవీ మేకర్స్ ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేకమైన గెట్ టుగెదర్ పార్టీలో ఇండియన్ సినీ ఇండస్ట్రీకి చెందిన దిగ్గజ దర్శకులు ఒకే చోట చేరి సందడి చేశారు. ఇక వీరందరిని ఒకే చోట నిలబెట్టి నా లైఫ్ లోనే అత్యంత కాస్ట్లీ యెస్ట్ ఫ్రేమ్ ఇదే . మొత్తం రూ.5,500 కోట్ల ఫ్రేమ్ అంటూ నవీన్ తనదైన శైలిలో ఫన్నీ కామెంట్స్ చేసి అందరిని ఆకట్టుకున్నారు. అయితే ఇప్పుడు అదే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో తన కొత్త ప్రాజెక్టుకి శ్రీకారం చుట్టారు నవీన్ పోలిశెట్టి. గత కొన్ని రోజులుగా ప్రముఖ కోలీవుడ్ డైరెక్టర్ తో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో నవీన్ పోలిశెట్టి ఒక సినిమా చేయబోతున్నారు అంటూ వార్తలు రాగా.. తాజాగా ఇప్పుడు ఇది కన్ఫర్మ్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కోలీవుడ్ డైరెక్టర్ ఆంటోనీ భాగ్యరాజు దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో నవీన్ పోలిశెట్టి తన కొత్త సినిమాను చేయబోతున్నట్లు సమాచారం. మొత్తానికైతే అటు గెట్ టుగెదర్ పార్టీ ఈయనకు బాగా కలిసొచ్చింది అనే కామెంట్లు ఆడియన్స్ నుంచి వ్యక్తం అవుతున్నాయి.. మరి ఈ కోలీవుడ్ డైరెక్టర్ తో నవీన్ పోలిశెట్టి ఎలాంటి సబ్జెక్టుతో మన ముందుకు రాబోతున్నారు అనే విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అంతేకాదు త్వరలోనే ఈ విషయంపై అఫీషియల్ అనౌన్స్మెంట్ వెలువడనుంది. నవీన్ పోలిశెట్టి కెరియర్ విషయానికి వస్తే.. కామెడీ హీరోగా గా భారీ పాపులారిటీ అందుకున్న ఈయన.. నటుడిగా, స్క్రీన్ రైటర్ గా కూడా మంచి పేరు సొంతం చేసుకున్నారు. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ అనే చిత్రంతో అరంగేట్రం చేసిన నవీన్ .. జాతి రత్నాలు సినిమాతో బ్లాక్ బస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేస్తున్నారు.. ఇకపోతే 2023లో విడుదలైన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి చిత్రంలో అనుష్క శెట్టితో కలిసి స్టాండప్ కమెడియన్ గా నటించి మెప్పించారు. కొంతకాలం గ్యాప్ తీసుకొని మళ్ళీ 2025లో అనగనగా ఒక రాజు చిత్రంలో మీనాక్షి చౌదరి సరసన నటించి ఆకట్టుకున్నారు. ఇక ఇప్పుడు కొత్త ప్రాజెక్టులతో మరిన్ని సక్సెస్ లు అందుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.



# ఊహించని రోజు రాబోతున్న ఆదర్శ కుటుంబం.. వర్కౌట్ అయ్యేనా?

**ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన విషయం అక్టోబర్ 2వ తేదీన ప్రతి ఒక్కరి ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి అంటూ సినిమా రిలీజ్ డేట్ ప్రకటిస్తూ అంచనాలు పెంచేశారు.**



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ఫ్యామిలీ స్టార్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న వెంకటేష్ ఈ వయసులో కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ముఖ్యంగా తన సినిమాలతో ఆడియన్స్ను అలరించడమే కాకుండా భారీ బ్లాక్ బాస్టర్ విజయాలను తన ఖాతాలో వేసుకుంటూ యంగ్ హీరోలను ఆశ్చర్యపరుస్తున్నారు. ముఖ్యంగా నేటితరం హీరోలకి పోటీ ఇస్తూ ఫ్యామిలీ జోనర్ ను ఎంచుకొని అటు ఫ్యామిలీ ఆడియన్స్ దగ్గరైన వెంకటేష్ మరో ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేష్ సినిమా ప్రకటించిన రోజు నుంచే అంచనాలు పీక్స్ కి చేరిపోయాయి. అలాంటిది ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన మరో అప్డేట్ సినిమాపై క్యూరియాసిటీనీ పెంచేసింది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ లాక్ చేస్తూ వెంకటేష్ పోస్ట్ పంచుకున్నారు. ఈ మేరకు విక్టరీ వెంకటేష్ తన ఎక్స్ ఖాతా ద్వారా ఆదర్శ కుటుంబం సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించారు. ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన విషయం అక్టోబర్ 2వ తేదీన ప్రతి ఒక్కరి ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి అంటూ సినిమా రిలీజ్ డేట్ ప్రకటిస్తూ అంచనాలు పెంచేశారు. ఇకపోతే రిలీజ్ డేట్ ప్రకటించారు.. మరి ఆ రిలీజ్ డేట్ సమయం సరైనదేనా అనే కామెంట్లు అభిమానుల నుండి వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే అక్టోబర్ 2 గాంధీ జయంతి ..ఆరోజు మాత్రమే సెలవు. కానీ అక్టోబర్ 11 నుండి అక్టోబర్ 20 వరకు దేవీ శరన్నవరాత్రుల సమయం.. ఆ సమయంలో మొత్తం హాలిడేస్ ఉంటాయి. ప్రేక్షకులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ సినిమాను చూడడానికి వీలుంటుంది. అలాంటిది ఈ సమయాన్ని ఉపయోగించుకోకుండా అక్టోబర్ 2న మాత్రమే రిలీజ్ చేయడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..అందుకే నిర్మాతలు విడుదల తేదీ పై పునరాలోచన చేయాలి అని కూడా కామెంట్ చేస్తూ ఉండడం గమనార్హం. మరి అభిమానుల అభిప్రాయాలను నిర్మాతలు దృష్టిలో పెట్టుకుంటారా ? లేక అదే రోజు విడుదల చేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. త్రివిక్రమ్ - వెంకటేష్ కాంబినేషన్లో వస్తున్న ఆదర్శ కుటుంబం ఏకే 47 సినిమా విషయానికొస్తే.. ఇందులో శ్రీనిధి శెట్టి హీరోయిన్గా నటిస్తోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఇదిలా ఉండగా మరొకవైపు ఈ సినిమా స్టోరీ పై కాపీ ఆరోపణలు వినిపిస్తూ ఉండడం గమనార్హం. వాస్తవానికి దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ హాలీవుడ్ చిత్రాలను కాపీ కొడతారనే ఆరోపణలు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. ఇక ఆయన రూపొందించిన ఎన్నో సినిమాలకు ఇలాంటి విమర్శలే వచ్చాయి. ఇక ఇప్పుడు ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47 మూవీకి కూడా అదే రూమర్స్ వస్తున్నాయి. ఈ సినిమా ఇటీవల వచ్చిన అర్జున్ సర్జ బ్లాస్ట్ మూవీ కథతో రాబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇందులో హీరో తమ కుటుంబానికి ఆపద వస్తే ఫ్యామిలీని కాపాడుకోవడం కోసం చేసే పోరాటమే ఈ సినిమా.. ఇప్పుడు వెంకటేష్ హీరోగా రూపొందుతున్న ఈ సినిమా కూడా సేమ్ కథట. వెంకటేష్ ఒక రా ఏజెంట్.. ఫ్లాష్ బ్యాక్ ఉంటుందని, కానీ అవన్నీ వదిలేసి ఫ్యామిలీతో హ్యాపీగా లైఫ్ ని లీడ్ చేస్తూ ఉంటాడని.. అనుకోకుండా తన కుటుంబానికి ఆపద వస్తుందని.. మళ్లీ తాను గతంలోకి వెళ్లి కుటుంబాన్ని ఎలా కాపాడుకున్నాడు అనే కథతో ఈ సినిమా రాబోతుందని వార్తలు వినిపిస్తున్నాయి. మరి ఇటీవల బ్లాస్ట్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు సేమ్ కథతో రాబోతున్న ఈ ఆదర్శ కుటుంబాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారా ? అనే కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి.